పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 160 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 11-9-2026 పేజీలు 12 వెల 5/-

## 22ఏపై బీఆర్ఎస్ విషప్రచారాన్ని
# తిప్పికొడదాం

## అసెంబ్లీలో చర్చించి ప్రజలకు వాస్తవాలు వివరిద్దాం

**నిషేధిత భూముల జాబితా కేసీఆర్ హయాంలోదే**

**నాడు జరిగిన భూ దోపిడీని ప్రజల ముందుంచుదాం**

**ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ కాలేజీలపైనా చర్చిద్దాం**

**సభ సజావుగా జరగకుండా కేసీఆర్ కుట్ర చేశారు**

**పోలీసు సిబ్బందిలో కేటీఆర్‌కు నేను కనిపించినట్లున్నా..**

**అందుకే ఆక్రోశంతో వారి మీద దాడి చేశాడు**

**దేశంలో 15 కోట్ల ఓట్లు గల్లంతు.. సర్‌ను సీరియస్‌గా తీసుకోండి.. సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**

**కలిసి పనిచేస్తే కుట్రలను ఛేదించగలమని రుజువైంది: భట్టి**



హైదరాబాద్, సెప్టెంబరు 10 మీడియా టుడే
22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న విషప్రచారాన్ని అసెంబ్లీలో తిప్పికొడదామని కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ అంశంపై ప్రజలకు వాస్తవాలు చెబుదామన్నారు. 22-ఏ జాబితా కొత్తగా వచ్చింది కాదని, కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిందేనని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీలో దీనిపై చర్చ నిర్వహించినప్పుడు.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన భూ దోపిడీనీ బయటపెట్టనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ కమిటీ హాల్లో గురువారం జరిగిన సీఎల్పీ భేటీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు.. శాసనసభలో చర్చించనున్న అంశాలపైన సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు వర్షాకాల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలు సజావుగా జరగకుండా కేసీఆర్.. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో కుట్ర చేశాడన్నారు. అధికారం పోయినా అహంకారం వీడని కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. పోలీసులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభ జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి వారికి ఇబ్బంది కలిగించారని, స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించారని గుర్తు చేశారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నిరసన చేపడితే.. దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి, వారిని అవమానించారన్నారు. ఎస్ఐఆర్‌పై సీఎం మాట్లాడుతూ.. దేశంలో వయోజన జనాభా 103 కోట్లు ఉందని లెక్క తేల్చిన కేంద్ర ప్రభుత్వం.. ఓటరు జాబితాలో మాత్రం 88 కోట్ల మందినే చూపుతోందని పేర్కొన్నారు. అంటే, దేశంలో 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని.. ఎక్కడో ఏదో ప్రమాదం పొంచి ఉందని సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు భారీగా తొలగించే కుట్ర జరుగుతోందని, ప్రతి ఒక్కరూ అర్హులైనవారి ఓటును కాపాడే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. కొత్తగా ఎమ్మెల్యేగా గెలిచినవారు.. వన్ టైమ్ వండర్‌లుగా మిగిలిపోవద్దని, బాగా పని చేసి మరోమారు గెలిచి.. సీనియర్‌లు అనిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యేల వ్యక్తిగత పనితీరు కూడా గెలుపోటములను ప్రభావితం చేస్తుందన్నారు. తెలంగాణ కులగణనను నమూనాగా తీసుకుని.. దేశవ్యాప్త జనగణనలో కులగణననూ చేపట్టాలంటూ కేంద్రంపై ఒత్తిడి తెద్దామన్నారు. కేటీఆర్‌కు పోలీసు సిబ్బందిలో తాను కనిపించినట్లున్నానని, అందుకే అంత ఆక్రోశంగా వారి మీద దాడి చేశాడని రేవంత్ చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగిన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీకే నష్టం చేయాలని చూస్తున్నారని తెలిపారు. జరిగిన ఘటనలపైన విచారణకు ఆదేశించామని సీఎం పేర్కొన్నారు. ఈ మూడు రోజుల్లో జరిగిన ఘటనలపైన ప్రజాభిప్రాయం ఎలా ఉందన్నదానిపై ఫ్లాష్ సర్వే చేయించానని, అందరూ బీఆర్ఎస్ పార్టీనే తప్పు పడుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ చేసిన కుట్రను బలంగా తిప్పికొట్టడమేగాక, ఆ కుట్ర గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేసినందుకు మంత్రులు, విప్‌లు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అభినందిస్తున్నానని రేవంత్‌రెడ్డి చెప్పారు.

## పార్టీల కన్నా పార్లమెంటరీ
# విలువలే ప్రధానం

**నేను రైతు కుటుంబం నుంచి ఈ స్థాయికి ఎదగడం.. ప్రజాస్వామ్యం గొప్పదనం**

**'సంసద్ రత్న' అవార్డుల ప్రదానంలో కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: మీడియా టుడే
పార్టీల కన్నా పార్లమెంటరీ విలువలే ప్రధానమని, అప్పుడే ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటుపై ప్రజల్లో నమ్మకం, గౌరవం పెరుగుతుందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. "ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయాలి.. ప్రశ్నించాలి.. సమస్యలను లేవనెత్తాలి. అంతేకానీ చట్టసభలు నడవకుండా అడ్డుకోవడం సరికాదు. ఒకప్పటి రాజకీయాలు చాలా హుందాగా ఉండేవి. కానీ ఈ తరం రాజకీయాలు, రాజకీయ విలువలు దిగజారుతున్నాయి. ఇది భవిష్యత్ తరాలకు తప్పుడు సందేశాన్ని ఇచ్చినట్లవుతుంద"ని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన 'సంసద్ రత్న' అవార్డుల కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల వ్యవహార శైలి అప్రజాస్వామికంగా ఉందన్నారు. "చొక్కాలు విప్పామని ఒక పార్టీ, విప్పించామని మరోపార్టీ సంబరపడుతోంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు తెస్తుంది. శాసన, పార్లమెంటు సభ్యులు హుందాగా ప్రవర్తించాల్సిన అవసరం ఉంది.

## కాంగ్రెస్‌లో కీలక మార్పులు!

**ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా ప్రియాంక**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: మీడియా టుడే



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా పార్టీలో కీలక మార్పులు చేపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఏఐసీసీలో కార్యదర్శులుగా నియమించేందుకు రాహుల్ పలువురు నేతలను ఇంటర్వ్యూ చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి ఛైర్మన్‌గా ప్రియాంకా వాధ్రాను నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్‌లో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ ఎన్నికల తర్వాత పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పదవీ విరమణ చేస్తారని సమాచారం. ఆయన స్థానంలో సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను అధ్యక్షుడిగా నియమించవచ్చునని భావిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ స్టడీ టూర్‌కు విదేశాలకు వెళ్లాలని కోరుకుంటున్నందువల్ల ఆమె స్థానంలో మరొకరిని నియమించే అవకాశాలున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శులను, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జులను త్వరలో నియమిస్తారని, అదే సమయంలో ప్రస్తుత ఇన్‌చార్జులను పలువురిని తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. అక్టోబరు ఆఖరుకు వివిధ రాష్ట్రాల్లో జిల్లాల అ?ధ్యక్షుల నియామకం పూర్తవుతుందని కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ప్రకటించారు.

## నేడు దేశ వ్యాప్తంగా
# బ్యాంకుల సమ్మె

**వరుసగా 4 రోజుల పాటు బ్యాంకింగ్ సేవలపై ప్రభావం**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: మీడియా టుడే




చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులు శుక్రవారం సమ్మె పాటించనున్నాయి. వారానికి ఐదు రోజుల పని దినాల విధానం అమలు సహా పలు డిమాండ్ల సాధనకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో సెప్టెంబరు 11న వివిధ బ్యాంకుల శాఖలు మూతపడనున్నాయి. లావాదేవీల నిర్వహణకు ఖాతాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం కేంద్రాలు వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అయితే, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు శుక్రవారం మాత్రమే బంద్‌కు పిలుపునిచ్చినప్పటికీ.. వరుసగా నాలుగు రోజుల పాటు ఆ ప్రభావం ఉండనుంది. శుక్రవారం సమ్మె కాగా శని(నెలలో రెండో శనివారం), ఆదివారాలు సాధారణంగానే బ్యాంకులకు సెలవు దినాలు. ఇక, వినాయక చవితి సందర్భంగా చాలా రాష్ట్రాల్లో సోమవారం బ్యాంకులకు సెలవు దినంగా ఇప్పటికే ప్రకటించారు. దీంతో వరుసగా నాలుగు రోజుల పాటు పలు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశముంది.

## 2035 నాటికి
# భారత అంతరిక్ష కేంద్రం

**2040కల్లా భారతీయుడిని చంద్రుడిపైకి పంపుతాం**

**అంతర్జాతీయ అంతరిక్ష సదస్సులో ప్రధాని మోదీ**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగం**




న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: మీడియా టుడే
భారత అంతరిక్ష కేంద్రాన్ని 2035 నాటికల్లా ఏర్పాటు చేస్తామని ప్రధా ని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పారిస్ వేదికగా గురువారం జరిగిన తొలి అంతర్జాతీయ అంతరిక్ష సదస్సులో ఆయన వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చంద్రయాన్-3 ప్రయోగంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ నిలిచిందన్నారు. ఆదిత్య ఎల్1తో సూర్యుడి రహస్యాలు తెలిశాయన్నారు. గత ఏడాది ఓ భారతీయుడు అంతరిక్ష కేంద్రంలో ఉండి వచ్చారని గుర్తుచేశారు. 2040కల్లా చంద్రుడిపైకి భారతీయుడిని పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ ప్రయోగాల ద్వారా లభించే ప్రయోజనాలు సర్వ మానవాళికి అందించాలన్నదే తమ ఆశయమన్నారు. ఇస్రోతో పాటు దేశంలో ప్రైవేట్ అంతరిక్ష రంగం కూడా విస్తృతంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. 1960లో భారత అంతరిక్ష కార్యక్రమాలు ప్రారంభమైననాటి నుంచి ఫ్రాన్స్ ఓ నమ్మకమైన భాగస్వామిగా ఉందన్నారు. ప్రస్తుతం ఇరు దే శాల సహకారం ఆధునిక టెక్నాలజీల మొదలు శాస్త్రీ య నైపుణ్యాన్ని మానవ అవసరాలకు వినియోగించడం వరకు కొనసాగుతోందని చెప్పారు. భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు భారత్‌తో పాటు కలిసి సాగడానికి ప్రపంచదేశాలను ఆయన ఆహ్వానించారు.

## ఇలాగైతే ఇన్వెస్టర్లకు
# భరోసా ఉంటుందా?

**- దేశాలన్నీ తిరిగి పెట్టుబడులు తెస్తుంటే.. - భూములు అప్పగించకపోతే ఎలా?**

**- ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల సత్వర గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్దేశం**

**- కలెక్టర్లపై చంద్రబాబు ఆగ్రహం**



అమరావతి, సెప్టెంబరు 10: మీడియా టుడే
పరిశ్రమలకు భూ కేటాయింపుల్లో కలెక్టర్లు జాప్యం చేయడంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇలాగైతే ఇన్వెస్టర్లకు భరోసా ఉంటుందా అని ప్రశ్నించారు. దేశాలన్నీ తిరిగి పారిశ్రామికవేత్తలను మెప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తుంటే.. భూములు అప్పగించకపోతే ఎలాగని నిలదీశారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పెట్టుబడులన్నీ ఉత్పత్తి దశకు చేరడంపైనా, ప్లాంట్లు స్థాపనపైనా చర్చ జరిగింది. భూకేటాయింపులపై కలెక్టర్లు జాప్యం చేస్తున్నారని పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్ నివేదిక ఇచ్చారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ)లో ఆమోదం పొందిన పరిశ్రమలను వేగంగా గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టాలని వారిని ఆదేశించారు. పరిశ్రమలను గ్రౌండ్ చేసి ప్రారంభించే తేదీలను కూడా ఖరారు చేయాలని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంలో చొరవ తీసుకోవాలని.. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. వచ్చే నవంబరులో భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని.. ఆనాటికి పరిశ్రమల గ్రౌండింగ్‌పై మరింత స్పష్టత రావాలన్నారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖ, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిల్లో సదస్సులు నిర్వహిస్తామన్నారు. వివిధ రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణకు అక్టోబరులో ప్రాంతీయ కాన్ఫరెన్సులు నిర్వహిస్తామన్నారు. ఏఐ టాస్క్‌ఫోర్స్ కలిగిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్లకు జిల్లాల వృద్ధి సమాచారం ఇవ్వాలని ఆర్టీజీఎ?సను ఆదేశించారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే...

**138 ఎంఎస్ఎంఈ పార్కులు..**

రాష్ట్రంలో తయారీ, సేవలు, వాణిజ్య రంగంలో ప్రస్తుతం 23.85 లక్షల ఎంఎ?సఎంఈలు ఉన్నాయి. 175 ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఇప్పటికే 138 పార్కులకు ఆమోదం లభించింది. 22 ప్రారంభమయ్యాయి.. మిగతా 116 పార్కులు నిర్మాణంలో ఉన్నాయి. వీటి ద్వారా రూ.2,036 కోట్ల పెట్టుబడులు, 31,163 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న హెలిప్యాడ్లను నోటిఫై చేయాలి. వాటిని పర్యాటక రంగంతో అనుసంధానిద్దాం. జిల్లా కేంద్రాల్లో రాత్రిపూట హెలికాప్టర్లు దిగే సౌకర్యం ఉండే హెలిప్యాడ్లను ఏర్పాటు చేసేలా కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలి. ఆర్వోబీ, ఆర్‌యూబీల నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళిక తయారుచేయాలి. జీఎస్డీపీ లక్ష్యాలను చేరుకునేలా జిల్లాల్లోని అవకాశాలను అన్‌లాక్ చేయాలి.

# ఉద్యోగం పోతే అమెరికా వీడాల్సిందే!

**కొత్తకొలువు వెతుక్కోవడానికున్న 60 రోజుల గడువు రద్దుకు ట్రంప్ సర్కార్ యత్నం**

**హెచ్1బీ తదితర వీసాదారులపై ప్రభావం**



న్యూఢిల్లీ, సెప్టెంబర్, 10 : మీడియా టుడే
అమెరికాలో ఉద్యోగాలు చేసే విదేశీ నిపుణులకు మరో షాక్ ఇచ్చేందుకు ట్రంప్ సర్కారు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. హెచ్-1బీ వీసాదారులు, తాత్కాలిక వర్క్ వీసాలపై పనిచేసే విదేశీ నిపుణులు తమ ఉద్యోగాన్ని కోల్పోతే కొత్త స్పాన్సర్‌ను వెతుక్కోవడానికి లేదా దేశాన్ని విడిచి వెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడానికి 60 రోజుల గ్రేస్ పీరియడ్ లభిస్తోంది. 2017 నుంచి అమల్లో ఉన్న ఈ గ్రేస్ పీరియడ్‌ను రద్దు చేయాలంటూ.. అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ విభాగం గురువారం ప్రతిపాదించింది. దీనిపై రెండు నెలలపాటు ప్రజల అభిప్రాయాలను సేకరించనున్నారు. ఒకవేళ ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. అందరికన్నా ఎక్కువ ప్రభావం పడేది భారతీయ టెకీలపైనే. ఎందుకంటే హెచ్-1బీ వీసాలపై అమెరికాలో పనిచేస్తున్నవారిలో సింహభాగం (70-71 శాతం) మనోళ్లే. తర్వాత 11-12 శాతంతో చైనీయులు రెండో స్థానంలో ఉంటారు. గ్రేస్ పీరియడ్ రద్దు కారణంగా కంపెనీలకు కొంతమేర ఇబ్బంది ఎదురవుతుందిగానీ.. ఖాళీ అయిన ఉద్యోగాలను అమెరికన్లతో భర్తీ చేయవచ్చని హోంలాండ్ సెక్యూరిటీ విభాగం అభిప్రాయపడింది. ఒకవేళ అదే ఉద్యోగిని కొనసాగించాలని కంపెనీలు గనక భావిస్తే ఐ-129 పిటిషన్ ప్రక్రియను ప్రారంభించాలని సూచించింది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే ఇబ్బందిపడేవారిలో హెచ్-1బీ వీసాదారులతో పాటు.. ఈ1 (ఇంటర్నేషనల్ ట్రేడర్), ఈ2 (వాణిజ్య వాహనాల ఆపరేటర్లు), ఎల్-1 (అంతర్జాతీయ సంస్థల్లో పనిచేసే ఎగ్జిక్యూటివ్‌లు, మేనేజర్లు), ఓ1 (సైన్స్, క్రీడలు, కళల్లో అసాధారణ ప్రతిభావంతులు) వీసాదారులు ఎక్కువగా ఇబ్బందిపడతారు.

మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
శుక్రవారం, సెప్టెంబర్11, 2026

# నిజం గెలవాలి

## - ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉరుసు చేయాలి -వేల కోట్ల ముస్లిం ఆస్తుల రక్షణ జరగాలి

**నల్లగొండ రూరల్ జిల్లా**
**మీడియా టుడే నల్లగొండ బ్యూరో**

ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ ఉర్సు ఏర్పాట్లకు వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారుల బృందం బుధవారం రోజు లతీఫ్ సాహెబ్ దర్గా ను సందర్శించింది .ఉర్సు-2026 ఏర్పాట్లలో భాగంగా ప్రభుత్వ వక్ఫ్ బోర్డు 11 మంది ఉన్నతాధికారులతో లతీఫ్ సాహెబ్ దర్గా ఉర్సు జరపించటానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా గత నెలలో మొదటిసారి నల్లగొండకు వచ్చిన ప్రభుత్వ వక్ఫ్ బోర్డు అధికారుల బృందం జిల్లా పోలీసులు, ఉన్నతాధి కారులను, కలెక్టర్ ను ఇతర ఉన్నతాధికారులను కలిసి ఉరుసు కార్యాచరణలో భాగంగా మొదటగా దర్గాకు ఏలాంటి సంబంధం లేని,దర్గా దగ్గర అక్రమంగా తిష్ట వేసిన డూప్లికేట్ (సోకాల్డ్) ముజువర్లు,వాళ్ళ అక్రమ ఉరుసు కమిటీ పై స్థానిక పోలీస్ స్టేషన్లో పకడ్బందీగా కేసు నమోదు చేయించింది.ఈ కేసులో ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గాలో అనుమతి లేకుండా అక్రమంగా చొరబడటం (ట్రేస్ పాస్), కబ్జా, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడం, మోసం, కలిసి కుట్ర చేయటం అధికారులను తప్పుదోవ పట్టించడం, ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకోవడం, దర్గా నిధులను, ఆస్తులను దుర్వినియోగం చేయటం ప్రభుత్వ అధికారుల ఆదేశాలను పాటించకపోవడం,ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడటం.ఌ వక్ఫ్ యాక్ట్1995 లాంటి అనేక కఠినమైన సెక్షన్లతో ఫ్×= చేయించి కేసు పేట్టడం జరిగింది.ఈ కేసు వివరాల్లోకి వెళితే ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గాకు ఎప్పుడు ఎక్కడ కూడా ఏలాంటి సంబంధా లేని కొంతమంది తమకు తామే మూజావర్లుగా ప్రకటి ంచుకొని ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా భూములను ,ఆస్తులను ఆక్రమించుకొని ఉన్నారు.ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గా కు చెందిన వేలకోట్ల విలువైన వందల ఎకరాల ప్రభుత్వ నిషేధిత ఔజూఖీ (ముస్లింల జాతి సంపద) భూములకు తాము ఇనాంధాలుగాతమ సొంత భూములుగా చెప్పుకుంటూ అక్రమంగా ప్రతి సంవత్సరం ఉరుసు జరిపిస్తూ తమ అనుచరులతో ఏర్పాటు చేసుకున్న ఒక అక్రమ ఉరుసు కమిటీ తో ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా భూములకు ఇనాంధాలుగా (ౡఔచీజు=ూ) గా ప్రచారం చేయిస్తూ, (సోకాల్డ్) ముజువర్లు,వాళ్ళ అక్రమ ఉరుసు కమిటీ కలిసి భూములను అమ్ముకున్నారు, నేటికీ అమ్ముకుంటునే ఉన్నారు.గతంలో ఈ విషయమై సర్వేలు జరిగాయి. ప్రభుత్వ వక్ఫ్ బోర్డుంరెవెన్యూ డిపార్ట్మెంట్ జాయింట్ సర్వేలు చేసి ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా భూములను అమ్ముకున్న దర్గాకు ఎలాంటి సంబంధం లేని డూప్లికేట్ (సోకాల్డ్) మూజవర్లపై అనేక క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది.సంబంధిత ప్రభుత్వ వక్ఫ్ బోర్డు అధికారులు ఉరుసు చేయటానికి వస్తే తమ అక్రమ ఉరుసు కమిటీతో కలిసి దాడులకు తెగబ డుతూ సంఘవిద్రశక్తులతో భయానక వాతావ రణం సృష్టించి, పట్టణంలో శాంతిభద్రతలను చెడగొడతా మంటూ సాక్షాత్తు సంబంధిత అధికారులను బెదిరిస్తూ అక్రమ పద్ధతిలో ఉరుసు జరిపిస్తూ ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు సంపద (ముస్లిం జాతి సంపదను) తమ సొంత ఆదాయంగా పంచుకొని తింటున్నారు. అంతేకాకుండా ఉర్సుకు నిత్యం దర్గాకు వచ్చే భక్తులు మొక్కులుగా చెల్లించుకునే విలువైన బంగారం,వెండి లాంటి ఇతర విలువైన వస్తువులను అక్రమ ఉరుసు కమిటీ/డూప్లికేట్ (సోకాల్డ్) ముజావర్లు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా కు చెందిన హుండీ నుంచి మాయం చేస్తున్నారు (దొంగలిస్తున్నారు) ప్రశ్నించిన, వివరాలు అడిగిన ,ఫిర్యాదు చేసిన దర్గా భక్తులు,ముస్లిం మేధావుల పై దాడులకు తెగబడుతూ రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఆక్రమ కేసులు పెట్టిస్తూ తమ అక్రమాల, ఆరాచకాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధికారంలో, ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ పంచన చేరి రాజకీయ అక్రమార్కులకు కోట్లాది రూపాయల విలువైన నల్గొండ ముస్లిం జాతి సంపద అయిన దర్గా భూములను ఏరగా వేస్తూ తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు. వేల కోట్ల విలువైన వందల ఎకరాల లతీఫ్ సాహెబ్ దర్గా భూములు (ముస్లింల జాతి సంపద) అమ్ముకోవటానికి తమకు హక్కులు ఉన్నా యని బాహటంగా చెప్పుకుంటూ తమ అక్రమ ఉరుసు కమిటీ చే తాము అక్రమంగా ప్రతి సంవత్సరం జరిపే ఉర్సులో ప్రచారం చేయిస్తూ అమాయకులని, ముఖ్యంగా ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూముల పట్ల అవగాహన లేని వ్యక్తులను నమ్మిస్తూ, మోసం చేస్తూ అనేక వందల కోట్ల విలువైన లతీఫ్ సాహెబ్ దర్గా భూములను అమ్ముకున్నారు.నేటికీ అమ్ముకుంటూనే ఉన్నారు.ఇలా అనేక మందిని అమాయకులను తమ అక్రమాల చక్రంలో ఇరికించి వ్యవస్థలను ప్రభావితం చేస్తూ తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు. 2024 సంవత్సరం లో ఈ విషయమై ప్రభుత్వ వక్ఫ్ బోర్డు సీఈవో గారు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గాకు ఎక్కడ, ఎప్పుడు ఎన్నడు ఏలాంటి సంబంధాలేని ఈ వ్యక్తులు దర్గాను ఆక్రమించి ఆక్రమాలకు పాల్పడుతున్న డూప్లికేట్ (సోకాల్డ్) ముజావర్ల పై / డూప్లికేట్ (సోకాల్డ్) ఉర్సు కమిటీ అక్రమాలపై కబ్జా, మోసం,దోపిడీ దొంగతనం, వేధింపులు,వక్ఫ్ యాక్ట్ లాంటి ఇతర సంబంధిత సెక్షన్లతో క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకో వాల్సిందిగా అధికార లేఖ ద్వారా కోరడం జరిగింది.దీనిపై సోకాల్డ్ మూజావర్లు హైకోర్టును ఆశ్రయించారు. కేసు వేసిన అదే రోజు( ౡూవీజు ణూ) గౌరవ హైకోర్టు చారిత్రాత్మక తీర్పును వేలువరిస్తూ.. లతీఫ్ సాహెబ్ దర్గా కు ఎలాంటి సంబంధం లేని వాళ్ల పిటిషన్ ని కొట్టివేస్తూ. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోవలసిందిగా ఆదేశిస్తూ ఌ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులను ఆదేశించడం జరిగింది. అయినను సాక్షాత్తు గౌరవ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ డూప్లికేట్ (సోకాల్డ్) ముజావర్ల పై / డూప్లికేట్ (సోకాల్డ్) ఉర్సు కమిటీ ఏప్పటి మాదిరిగానే గత సంవత్సరం ప్రభుత్వ వక్ఫ్ బోర్డు అధికారులను దరిదాపుల్లో రానీయకుండా రాజకీయ పలుకుబడితో ఎవరిని లెక్క చేయకుండా ఉర్సు జరిపించి కోట్లాది




రూపా యల ప్రభుత్వ ధనాన్ని తమ సొంత ఆదా యంగా తీసుకున్నారు. అంతేకాకుండా గత సంవత్సరం జరిపించిన ఉర్సు లో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టం ఉన్నట్లుగా అడ్డగోలుగా ట్రాన్స్ఫార్మర్ల దగ్గర రోడ్డు వెంట దుకాణాలను ఏర్పాటు చేయించి,చేసి విద్యుత్ ప్రమాదానికి కారణమై రియాజ్ అనే ఒక వ్యక్తి మృతి కి కారణమయ్యారు.అదృష్టం బాగుండి అల్లా దయవల్ల ఆ ప్రమాదం మధ్యాహ్నం జరిగింది ఒకవేళ అదే సాయంత్రం జరిగి ఉంటే పదుల సంఖ్యలో ప్రాణ నష్టం జరిగి ఉండేదని దర్గా భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నరూ. వివిధ రాజకీయ కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన హైకోర్టు ఆర్డర్ ని ఎట్టకేలకు వక్ఫ్ బోర్డు అధికారుల ఫిర్యాదుతో గత నెల 25వ తేదీన డూప్లికేట్ (సోకాల్డ్) ముజవర్ల / వాళ్ల అక్రమ ఉరుసు కమిటీ పై ఫ్×= చేయడం జరిగింది. దర్యాప్తుకుల సాగుతుంది. అంతేకాకుండా ముఖ్యంగా గత సంవత్సరం ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గాకు తాము మూతవల్లి/ ముజావర్లమని ఌ దర్గా భూములకు ఇనాంధారులమని సాక్షాత్తు కోర్టును మోసం చేసి కుట్రలతో తప్పుడు సాక్షాలు చెప్పినందుకు సంబంధిత కోర్టు ఆదేశంతో ఇంకో క్రిమినల్ కేసు నమోదు అయ్యి గౌరవ కోర్టు ఆర్డర్ తో సీరియస్ గా కోర్టులో నడుస్తూ ఉంది. ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గా కు మూతవల్లి/ ముజావర్ గా ఇప్పటివరకు స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ కోర్టు కూడా ఎప్పుడు,ఎవ్వరికి ఇప్పటి వరకు ఎలాంటి రిలీఫ్ (ఉత్తర్వులు) ఇవ్వలేదు. స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్రానికి వచ్చిన తరువాత కూడా సంబంధిత డిపార్ట్మెంట్ అయిన అప్పటి, ఇప్పటి ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ( ఐవీ-డైరెక్ట్ మేనేజ్మెంట్) అధీనంలోనే లతీఫ్ సాహెబ్ దర్గా కొనసాగుతుంది. కోర్టులను మోసం చేస్తూ ఌ కొట్టేసిన కేసులను చూపిస్తూ అధికారులను, నాయకులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తూ దర్గా దగ్గర అక్రమంగా తిష్ట వేసి అక్రమాలు చేస్తున్నారని వీళ్ళపై వీళ్లకు సహకరిస్తున్న వ్యక్తులపై, కొంతమంది జిల్లా అధికారులపై కఠిన క్రిమినల్ చర్యలు తప్పనిసరిగా ఉంటాయనీ, కొంచెం ఆలస్యమైన చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,చట్టానికి ఎవరు అతీతులు కారని ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా తెలుపుతున్నారు. ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా అయిన లతీఫ్ సాహెబ్ దర్గా కు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను తరిమి కొట్టి ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా ఈ సంవత్సరం ఉర్సు జరిపించి వేల కోట్లు వందల ఎకరాల ప్రభుత్వ వక్ఫ్ బోర్డు దర్గా (ముస్లింల జాతి సంపద) భూములను కాపాడాలని ప్రజలు, ముస్లిం మేధావులు, పండితులు ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో కోరుచున్నారు.నిజం గెలవాలి -- ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉరుసు జరగాలనీ దర్గా భక్తులు కోరుతున్నారు

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా బండారుపల్లి సెప్టెంబర్10(మీడియా టుడే)**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.గురువారం ములుగు మండలం బండారుపల్లిలోని తెలంగాణ గురుకుల పాఠశాల (బాలుర), జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, వసతిగృహం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధన, భోజన పట్టిక, సరుకుల నిల్వలకు సంబంధించిన నమోదులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని తెలిపారు.అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాల బోధన, భోజనం, వసతిగృహ సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం పరిశీలిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కేంద్రీయ విద్యాలయ ప్రవేశాల లక్కీ డ్రా

### సిఫార్సులకు తావులేకుండా నిబంధనల ప్రకారమే ప్రవేశాలు

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి



**ములుగు జిల్లా సెప్టెంబర్10 (మీడియా టుడే)**

కేంద్రీయ విద్యాలయ ప్రవేశాలకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిం చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయ తరగతుల్లో ప్రవేశాల కోసం లక్కీ డ్రా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయ ప్రవేశాల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులు, పైరవీలకు తావులేకుండా కేంద్రీయ విద్యాలయ నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలన, అర్హతల నిర్ధారణతోపాటు అందుబా టులో ఉన్న సీట్లను లక్కీ డ్రా ద్వారా భర్తీ చేసి, ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రధానాచార్యులు సీతారాం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్నపంటలను కాపాడండి

### రైతు సంఘంరాష్ట్రనాయకుడు - గుడవర్తినాగేశ్వరరావుడిమాండ్

### నేలకొండపల్లిలో రైతులు రాస్తారోకో ధర్నా

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10**
**మీడియా టుడే ప్రతినిధి**



విద్యుత్.మోటార్లకు 24గంటలకరెంటుఇవ్వాలికె. వి.రామిరెడ్డిమాండ్ ,నేలకొండపల్లి విద్యుత్తు కార్యాలయం ముందు రోడ్డు మీద ఎండిపోతున్న పంటలను కాపాడాలని వ్యవసాయ మోటార్లకు రోజుకు 24 గంటల కరెంటుఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారురాస్తారోకోలో,రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చనరసింహారావుఅధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్రకమిటీసభ్యులు గుడవర్తినాగే శ్వరరావు,వ్యవ సాయకార్మికసంఘంజిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావం వలనవర్షాలు కురవని కారణంగా రైతులు సగం భూములలో మాత్రమే పంటలు వేశారని అరకొరగా వేసిన పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం రైతులకు రోజుకి కేవలం6 గంటలనుంచి8 గంటలు మాత్రమే త్రి ఫేస్ కరెంటు ఇస్తున్నారని దీనివలన పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనపక్కనేఉన్న మధిరనియోజకవర్గంలోని ముదిగొండమండలంలో 24గంటలురైతుల మోటార్లకికరెంటుఇస్తున్నారని .నేలకొండపల్లి మండలంలో రైతులు ఏం పాపం చేశారని కరెంటు ఇవ్వటం లేదని ఆయనప్రశ్నించారు. నేలకొండపల్లిమండలం పాలేరునియోజకవర్గంలో ఉన్నందునా? లేక పాకిస్తాన్ దేశంలో ఉన్నదా? మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మన పక్కనే ఉన్న కోదాడ నియోజకవర్గంలో సాగరు జలాలు అందిస్తున్నారని కానీ మనకి మాత్రం ఒక్క చుక్కనీళ్లు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మంత్రి జోక్యం చేసుకొని, పాలేరుపాతకాలవ తో పాటు ఎన్ఎస్పీ కాలువలకి సాగర్ నీళ్ళు ఇచ్చి,వేసిన పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.నిరసన తెలియజేస్తున్న రైతుల వద్దకు వచ్చిన విద్యుత్తు శాఖ ఏఈకి రైతులువినతిపత్రం అందించారు.సమస్యను ప్రభుత్వం , జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యుత్ సమస్యనిపరిష్క రించేదుకు కృషిచేస్తానని ఆయనచెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎడ్ల తిరుపతిరావు,జోగుపర్తి గోవిందరావు,జోగుపర్తి వెంకన్న, నోముల పుల్లారావుజో గుపర్తివెంకయ్య .గుడవర్తిశ్రీనివాసరావు. తాటికొండభాస్కరరావు .బెజవాడ నాగేశ్వరరావు. షేక్ నబి. రావెళ్ల అజయ్ కుమార్.పినాగేశ్వరరావు, మల్లికార్జున్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం హాలియా గణేష్ చతుర్థి సందర్భంగా

# మండల స్థాయి పీస్(శాంతి) కమిటీ సమావేశం




**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా**
**మీడియా టుడే నల్లగొండ బ్యూరో**

గణేష్ చతుర్థి పండుగను పురస్కరించుకుని హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి పీస్ కమిటీ సమావేశం హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాలియా మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ గణేష్ చతుర్థి వేడుకలను శాంతియుతంగా, సోదర భావంతో నిర్వహించు కోవాలని, ప్రజలందరూ పరస్పర సహకారంతో పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సమావేశంలో సూచించారు.గణేష్ విగ్రహాల ఏర్పాటు చేస్తే, స్థలములలో ఎలాంటి ఆటంకం లేకుండా ఏర్పాటు చేసుకో వలసినదిగా తెలియజేశారు మరియు మున్సిపల్ శాఖ,రెవెన్యూ శాఖ, మండల పరిషత్ శాఖ మరియు పోలీస్ శాఖ, అధికారులు సమన్వయం చేసుకొని శానిటేషన్ సిబ్బందిని మరియు ఎలాంటి ఆటంకములు లేకుండా గణేష్ ఉత్సవాలు ఏర్పాట్లు చేసుకొనవ లసినదిగా చైర్మన్ గారు సూచించారు .మున్సిపల్ కమిషనర్ కె .రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూలి గణేష్ విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం రోజులలో వీధులను స్థానిక కౌన్సిలర్, గణేష్ నిర్వాహక కమిటీ సభ్యులు మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్మెన్స్ క్షుణ్ణంగా కరెంటు వైర్లను పరిశీలించి మరియు వాటిని జాగ్రత్తగా విగ్రహాలకు తగలకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విగ్రహాలు వచ్చే దారులను ఏర్పాటు చేసుకొనవలసిందిగా మున్సిపల్ కమిషనర్ గారు సూచించినారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజ రమేష్ గారు,ఎమ్మార్వో గారు,గౌరవ వార్డు కౌన్సిలర్లు, సలహాదారులు, అనుముల మండల సర్పంచుల కమిటీ అధ్యక్షులు, మైనారిటీ మత పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ,వైద్య ఆరోగ్యశాఖ,మున్సిపల్ శాఖ తదితర శాఖలవారు, పాత్రికేయ మిత్రులు పాల్గొనడం జరిగింది.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 10 న్యూస్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లోని బీజేఆర్ భవన్ వద్ద ఆమె కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ఐలమ్మ గారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రైతాంగ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం, ధైర్యసాహసాలు చిరస్మరణీ యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

### జిల్లెలగూడలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 10:**
చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లెలగూడలో ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. డివిజన్ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు చందన చెరువు సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ కేవలం ఒక పేరు కాదని, అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన చైతన్య స్ఫూర్తి కలిగిన ధైర్యవంతమైన నాయకురాలని అన్నారు. ఆమె పోరాటం కేవలం తన భూమి కోసం మాత్రమే కాకుండా వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగిందని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు సుల ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు గౌరీ శంకర్, మేకల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్ ముదిరాజ్, ఆనంద్, వంటేరు నరసింహారెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, ప్రసాద్, శ్రీధర్, స్థానికులు వెంకట్, బిక్షపతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## అల్మాస్గూడలో రూ.30 లక్షలతో
## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 10 న్యూస్**
అల్మాస్గూడ 57వ డివిజన్‌లోని కోమటికుంట నుంచి హైమాత టెంపుల్ వరకు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సమ్మిరెడ్డి, సప్న వెంకటరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రామిరెడ్డి, శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, రామిడి తుఫాన్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, బొజ్జ రవీందర్ రెడ్డి, కే. రవి తదితర నాయకులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.ప్రజల అవసరాలకు ప్రాధాన్యత.. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు!

## లైసెన్స్ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించేలా
## ఎమ్మెల్యే ద్వారా రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్తా: మొక్క బిక్షపతి



**నడిగూడెం, సెప్టెంబర్ 10,**
**(మీడియా టుడే)–:**
భూభారతి రీ–సర్వే అవగాహన సదస్సులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతికి గురువారం వినతిపత్రం అందజేశారు. కమిషన్ విధానాన్ని రద్దు చేసి, నెలకు రూ.30 వేల గౌరవ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యలను ఎమ్మెల్యే ద్వారా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని సూర్యాపేట జిల్లా ఎల్ఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోను సాహెబ్, లైసెన్స్ సర్వేయర్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై బిక్షపతి సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతిష్టాత్మక కాళోజి నంది అవార్డు
## అందుకున్న అడ్వకేట్ యరగాని సోనీ



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 10. మీడియా టుడే**
కాళోజీ తెలంగాణ జూనియర్ లేడీ అడ్వకేట్ అసోసియేషన్ మరియు కాళోజి తెలంగాణ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదానం చేసే ప్రతిష్టాత్మక నంది అవార్డుకు నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ యరగాని సోనీ ఎంపికయ్యారు.?ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ న్యాయవాదుల ప్రతిభను, వృత్తి పట్ల వారి అంకితభావాన్ని గుర్తించి జిల్లాకు ఒకరిని ఎంపిక చేసిఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నాంపల్లి క్రిమినల్ కోర్టులో జూనియర్ న్యాయవాదిగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగాని సోనీ ని కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేసి హనుమ కొండలో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రధానం చేశారు.? యరగాని సోనీ ఈ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు యరగాని సత్యనా రాయణ గౌడ్, ఉమా, కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ కుమార్, యరగాని శ్రీనివాస్, బెల్లంకొండ రమేష్ , తుమ్మ వెంకటేశ్వర్లు, భరద్వాజ్, పరాషర్, వట్టికూటి వెంకటేశ్వర్లు, వట్టికూటి గురవయ్య , మధు, శ్యాంప్రసాద్ , నవీన్ ,హరీష్, ప్రశాంత్,శ్రీజ, శాన్వి, మహేష్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి**

**గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు, ఎన్ పీడీసీ ఎల్ అధికారుల వద్ద వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి**

**డివిజన్, మండల స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వినాయక చవితి నేపథ్యంలో ఎస్పీ మహేష్ బి గితె, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 10**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులతోజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్, రవాణా శాఖ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల, వైద్య ఆరోగ్య శాఖ, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని ఆయా కమిషనర్లు ఆదేశించారు. స్టీల్ గ్లాస్ లతో నీటిని ఇవ్వాలని తెలిపారు మండపాల వారీగా మున్సిపల్ సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు ప్రతి మండపం వద్ద డస్ట్ బిన్ఏర్పాటు చేయించాలని తెలిపారుఎన్ పీ డీ సీ ఎల్ అధికారులు వినాయక మండపాలు, నిమజ్జనం రోజున విగ్రహాలు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు మండపాల నిర్వాహకులు ఎన్ పీ డీ సీ ఎల్ అధికారులవద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అలాగే అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో జాలర్లను నియమించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 24బ7 అంబులెన్స్ లు, మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందు బాటులో పెట్టాలని, సిరిసిల్ల జీజీహెచ్, వేములవాడ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది, ఎమర్జెన్సీ కేర్ అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీసులు, అగ్ని మాపక శాఖలు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా రవాణా శాఖ అధికారులు నిమజ్జనం సాఫీగా సాగేలా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు వెళ్లే రోడ్లకు ఆర్ అండ్అధికారులు మరమ్మత్తు చేయించాలని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, ఆయా గ్రామ పంచాయతీల్లో నిమజ్జనం చేసే చోట పారిశుధ్య పనులు చేయించాలని, గడ్డి, ఇతర చెత్తాచెదారం తొలగింప చేయాలని ఆదేశించారు. నీటి వనరుల వద్ద బారికేడింగ్, లైటింగ్, కావలసిన క్రేన్లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నిమజ్జనం ముగిసిన తర్వాత రెండు నుంచి మూడు రోజుల పాటు అన్ని వార్డులు, గ్రామ పంచాయతీ లలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ డివిజన్, ఆయా మండలాల పరిధిలో ఆర్డీవోలు, తహసీల్దార్లు ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, నవరాత్రి ఉత్సవాల నుంచి నిమజ్జనం వరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**నీరు, ఇసుక నిలువ ఉండాలి**

జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ వివరాలను పోలీస్ శాఖ వెబ్ సైట్ లో నమోదు చేయాలని ఎస్పీ మహేష్ బి గితె సూచించారు. నిమజ్జనం రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములో నీరు, ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ వారి https://policeportal. tspolice. gov.in/index.htm వెబ్సైట్‌లో వివరాలు నమోదు చేయాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎన్ పీ డీ సీ ఎల్, జిల్లా పంచాయతీ శాఖ, మత్స్య శాఖ అధికారులు, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట నిప్పు రవ్వ కామ్రేడ్ ఐలమ్మ ములకలపల్లి రాములు




**కోదాడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)–:**
దొరలు భూస్వాల్ని ఎదిరించి తమ హక్కుల కోసం పోరాడిన వీర నారీమణి చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు గురువారం కోదాడ పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతిసందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ నాడు తెలంగాణలో దున్నేవానికి భూమి కావాలని వెట్టిచాకి రద్దు కావాలని నైజాం నవాబ్ గద్దె దిగాలని సాగిన మహత్ర రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ సాగించిన పోరాటం మట్టి మనుషులచే బంధుకు చేపట్టి విసునూరు రామచంద్రారెడ్డికి ముచ్చెమటలు పట్టించిన వీర వనిత చాకలి ఐలమ్మని ఆయన అన్నారు నాడు సాగిన భూ పోరాటం స్ఫూర్తితో పాలకవర్గాలు భూ సంస్కల చట్టాలు తెచ్చి పేదలకు భూములు పంచిన చరిత్ర ఆ పోరాటకి ఉన్నది అని ఆయన అన్నారు కానీ కొందరు మితవాదులు సాయుధ రైతాంగ పోరాటాన్ని మత ప్రాతిపదికన జరిగిందని ఆ పోరాటన్ని వక్రీకరిస్తున్నారని వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు భూమి ఆత్మగౌర సమస్యని పేదలందరికీ భూమి పంపిణీ చేసినప్పుడే పేదరికం నిర్మూలించబడుతుందని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు జు ట్టుకొండ బసవయ్య పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు పట్టణ కమిటీ సభ్యులు జి మరియన్న షేక్ రెహమాన్ జంగపల్లి శ్రీను డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయి శరభంద రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ సత్తిరెడ్డి, ఉపేందర్, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి విగ్రహం ఐలమ్మ చౌరస్తాలో ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకుని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సామాజిక, ప్రజా ఉద్యమాల చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగంతుల నాగభూషణం, పోసాని గిరి, సలకలపురం యాదగిరి, వేమవరపు భీమరాజు, జలనీల రాజశేఖర్, నారాయణదాసు, వెంకటేష్, నారాయణ, రాములు, దోనకొండ వెంకన్న, తుకారం,పగిళ్ల కళ్యాణ్, పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

**మంచినీళ్ళపల్లి, కుమ్మరిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమం**

**గర్భిణీలు, బాలింతలు, తల్లులు--పిల్లలు పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచన**




**మల్లంపల్లి సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
మల్లంపల్లి సెక్టార్ పరిధిలోని మంచినీళ్ళపల్లి, కుమ్మరిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, మాంసం తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని వివరించారు. చిన్నారులకు వయస్సుకు తగిన విధంగా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల, రోగనిరోధక శక్తి మెరుగవుతుందని పేర్కొన్నారు.తక్కువ ఖర్చుతో లభించే స్థానిక ఆహార పదార్థాల్లోనూ అధిక పోషక విలువలు ఉంటాయని, అందువల్ల ఖరీదైన ఆహార పదార్థాలపైనే ఆధారపడాల్సిన అవసరం లేదని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పులు, గుడ్లు వంటి వాటిని సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యులు, అంగన్వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దళిత నేతలు తిరిగిన చోట పసుపు నీళ్లు

**కుల వివక్షపై దళిత సమాజం భగ్గుమంది**

**నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలి - తాళ్లపల్లి సాంబయ్య**



**జెడి మల్లంపల్లి సెప్టెంబర్ 10 ( మీడియా టుడే)** మల్లంపల్లి: దళిత కాంగ్రెస్ నాయకులు అడుగు పెట్టిన ప్రదేశంలో మైల పడిందంటూ పసుపు నీళ్లు చల్లిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మల్లంపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ దళిత నాయకులు తిరిగిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అత్యంత దారుణమైన కుల వివక్షకు నిదర్శనమని, ఇది ఒక్క వ్యక్తిని అవమానించడం కాదని మొత్తం దళిత సమాజం ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడిచినా దళితులను అంటరానివారిగా చూసే మనువాద భావజాలం ఇంకా కొనసాగడం సిగ్గుచేటన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అలాగే బీఆర్ఎస్‌లో ఉన్న దళిత నాయకులు ఈ ఘటనపై మౌనం వీడి దళిత సమాజం ఆత్మగౌరవం కోసం గొంతెత్తాలని పిలుపునిచ్చారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తాళ్లపల్లి సాంబయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, కొంగరి నరేందర్, మంద కుమార్, ఎంపెల్లి వినోద్, తాళ్లపల్లి రమేష్, మంద అరుణ్, కట్ల సురేష్, కందుల కరుణాకర్, కోయిల నవీన్, కొంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తే చర్యలు

**ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి.. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం**

**మండపాల వద్ద పగలు, రాత్రి పోలీసుల నిఘా.. నిరంతర పెట్రోలింగ్**

**గణేష్ ఉత్సవ నిర్వాహకులకు ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ కీలక సూచనలు**



**ములుగు సెప్టెంబర్ 10 (మీడియా టుడే )** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ములుగు పోలీసులు అప్రమత్తమయ్యారు. గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణ విషయంలో నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ స్పష్టం చేశారు. అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, నిబంధనలను ఉల్లంఘించడం చేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లాలో గణేష్ మండపాల ఏర్పాటుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడంతో పాటు ప్రజలు, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు.

**ముందస్తు అనుమతి తప్పనిసరి**

గణేష్ మండపం ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందుగానే ములుగు పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. అనుమతి పొందిన మండపాల వివరాలను పోలీసులు నమోదు చేసుకుని, ఆయా ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను పర్యవేక్షిస్తారని తెలిపారు.మండపాల ఏర్పాటు సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉత్సవాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని నిర్వాహకులకు సూచించారు.

**పగలు.. రాత్రి పోలీసుల నిఘా**

గణేష్ మండపాల వద్ద భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పగలు, రాత్రి బీట్ నిర్వహించడంతో పాటు నిరంతరం పెట్రోలింగ్ చేపడతామని డీఎస్పీ రవీందర్ తెలిపారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు.

**యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలి**

గణేష్ ఉత్సవాల్లో యువత అత్యుత్సాహానికి పోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు, గొడవలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.గణేష్ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా నిర్వాహకులు, యువత, భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని డీఎస్పీ రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ దారం సురేష్, ములుగు ఎస్సై ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

# కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పీహెచ్డీ సాధించిన దీపా బానోత్

**మహిళలు సమాజానికి, భవిష్యత్ తరాలకు నిజమైన**

**స్ఫూర్తి శక్తి ప్రదాతలు అని నిరూపించిన డా. దీపా బానోత్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 10:** కాప్రా జుజుxాకూ చెందిన ఉస్మానియా యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధక విద్యార్థిని శ్రీమతి డా. దీపా బానోత్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఇద్దరు పిల్లల తల్లిగా, గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందడం అభినందనీయం. డా.దీపా బానోత్ "తెలంగాణలో ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం (తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన పబ్లిక్ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం)" అనే అంశంపై పరిశోధన జరిగింది. ఉన్నత విద్యా సంస్థల్లో ఉద్యోగుల సంతృప్తికి తగిన సూచనలను కూడా ప్రతిపాదించారు. ఈ పరిశోధనను డా. వి .సమున్నత గారి పర్యవేక్షణలో పూర్తి చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాములు, డీన్ ప్రొఫెసర్ జహంగీర్, డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ రావు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు సిబ్బంది డా. దీపా బానోత్‌ను అభినందించారు. ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబ బాధ్యతలను (పెద్ద కుమారుడు వీడీదీూ మరియు చిన్న కుమారుడు ఇంజనీరింగ్) చదువుతున్న సమయంలోనూ కుటుంబ భాధ్యతలు చూసుకుంటూ పీహెచ్‌డీ సాధించడం ద్వారా దీపా బానోత్ తన సంకల్పం, పట్టుదల, కృషితో కుటుంబ బాధ్యతలు ఉన్నా ఉన్నత లక్ష్యాలను సాధించినట్లు నిరూపించారు. ఈ సందర్భంగా డా. దీపా బానోత్ తన విజయానికి సహకరించిన తన భర్త శ్రీ రవి తేజకు, కుటుంబ సభ్యులకు మరియు తన పరిశోధన పర్యవేక్షకురాలు డా.వి. సమున్నతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన సమయంలో వారు అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం తన పీహెచ్డీ ప్రయాణంలో కీలకమని ఆమె పేర్కొన్నారు.ఆమె సాధించిన ఈ విజయం కుటుంబ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగించాలని ఆకాంక్షించే మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అర్ధరాత్రి అక్రమంగా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం

## కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** ఎలాంటి నిరసన కార్యక్రమాలు, ముందస్తు పిలుపులు లేకపోయినా బిఆర్ఎస్ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అర్ధరాత్రి మోత్కూరులో బీఆర్ఎస్వి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ "పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తున్నప్పుడు కారణం అడిగితే, సీఎం రేవంత్ రెడ్డి నివాస ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని చెప్పారు. అసలు పార్టీ పరంగా అధికారికంగా ఎలాంటి ధర్నాలు, ముట్టడి పిలుపులు లేవు. కనీసం క్షేత్రస్థాయి కార్యకర్తలకు కూడా ఎలాంటి సమాచారం లేదు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న ఇంటెలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమై, తప్పుడు నివేదికలతో ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తోంది" అని మండిపడ్డారు.ఎక్కడో ఉన్న హైదరాబాద్‌లోని నిరసనల పేరుతో మోత్కూరులో ఉన్న తమ ఇళ్లను అర్ధరాత్రి 1:00 గంటకు ముట్టడించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. "ఏదైనా ప్రజా సమస్యపై మేము నిరసన చేస్తే ప్రశ్నించడంలో అర్థం ఉంది, కానీ ఏ కార్యక్రమం





లేకున్నా తప్పుడు నివేదికలతో స్టేషన్లలో పెట్టి వేధించడం దారుణం. రేవంత్ రెడ్డి ముందుగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలి. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి, యువత శక్తిని తక్కువగా అంచనా వేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు" అని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మోత్కూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు పబ్బు ప్రవీణ్,జంగా శివ,బీఆర్ఎస్వి సోషల్ మీడియా జిట్ట సాయి కుమార్, బిఆర్ఎస్ నాయకులు అన్నందాస్ విద్య సాగర్ ఉన్నారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ వర్ధంతి

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** తెలంగాణ వీర వనిత భూమికోసం బుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం రోజు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఆలేరు పట్టణ రజక సంఘం జనరల్ సెక్రటరీ ఆలేటి అజయ్ కుమార్ మరియు ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి భాస్కర్,ఆలేటి పాండు, ఆలేటి నర్సింహా,వడ్డెమన్ బాలరాజ్, ఆలేటి మైసయ్య,ఆలేటి లింగం,ఆలేటి రవి,ఆలేటి సంతోష్,పరిదే రాములు, దొంతి సారపు పాండు,ఆలేటి సంతోష్, ఆలేటి యాకయ్య,నమిలే జలంధర్, రజక సంఘం కుల సభ్యులు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకి ఘన నివాళులు

**చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**అన్యాయంపై అలుపెరగని పోరాటం. - చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయం**



**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్10(మీడియా టుడే)** వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏటూరునాగారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షులు పర్వతాల ఎల్లయ్య మొదటగా చిట్యాల చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో రజకుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ముందుకు సాగుతూ రజకుల హక్కుల సాధన దిశగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.హక్కుల సాధన కోసం చైతన్యంతో ముందుకు సాగాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కుదురుపాక రాజేష్, పర్వతాల కుమారస్వామి, పర్వతాల నర్సయ్య,చింతలపల్లి సుమన్,పర్వతాల రమేష్, రమేష్ (పెద్దోడు ), కుమ్మరికుంట్ల సతీష్,కుదురుపాక గిరిబాబు, పర్వతాల రత్తమ్మ,వార్డు మెంబర్లు అంగాల వీరన్న, గంప సాయి కిరణ్, పెద్దబోయిన బాలకృష్ణ,బట్టు గోపి,కూనూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖప్రాయిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దశమ్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ (ప్రాష్టణ) పట్టా ప్రధానం





**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయిపల్లి గ్రామానికి చెందిన బుంగా దశమ్మ పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు.ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ఎల్లా, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ తదితరుల చేతుల మీదుగా ఆమె ఈపట్టాను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దశమ్మ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నుండి ప్రొఫెసర్ బి. లావణ్య పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా పొందడం తనకు అత్యంత సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. తన ఈ సాధనలో ఎంతో సహకరించిన తల్లిదండ్రులు కీర్తిశేషులు బుంగా వెంకయ్య మరియు మణెమ్మలకు, తన భర్త ఆకుల శ్యాంసుందర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు, అలాగే తోడ్పాటునందించిన అధ్యాపకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వలిగొండలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 10**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఉద్యమకారుల ఫోరం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పట్టణ కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉద్యమకారుల సంఘం నాయకులు క్రిస్టఫర్, మాజీ ఉపసర్పంచ్ పబ్బు సురేందర్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్, ఎలిమినేటి సత్యనారాయణ, మైసోళ్ళ లక్ష్మీనర్సు, యాదగిరి, లక్ష్మయ్య, ఎండి కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**మీడియా టుడే,ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగడి ప్రదేశంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శి పైళ్ళ ప్రశాంత్, ఎలిమినేటి నరేష్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య, మాజీ అధ్యక్షులు వెలిమేకన్నె సత్యనారాయణ, ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి జహంగీర్,రజక సంఘం సభ్యులు యాదయ్య,కరకయ్య,మల్లయ్య, రాములు,శంకరయ్య,స్వామి, సత్తయ్య, ఉప్పలయ్య ,పుల్లయ్య,శ్రీను, కిష్టయ్య,శాంత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

## శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలి:ఎస్సై లక్ష్మినారాయణ



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని అన్ని వినాయక మండపాల నిర్వాహకులు తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖలు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి వినాయక మండపం నిర్వాహకులు నిర్వాహకుల వివరాలు, వినాయక మండపం వివరాలు మరియు నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం వివరాలను క్రింది పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి: https://policeportal.tspolice.gov.inసంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అవసరమైన అనుమతి పొందాలి.ప్రతి వినాయక మండపంలో కనీసం ఒక సిసిటివి కెమెరా ఏర్పాటు చేసుకోవాలి.డిజేలు,అధిక శబ్దంతో కూడిన సౌండ్ బాక్సులు ఉపయోగించరాదు. కేవలం భక్తి గీతాలు మాత్రమే వినిపిస్తూ, అనుమతించబడిన శబ్ద పరిమితులను పాటించాలి. విద్యుత్ వైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లను సురక్షితంగా ఏర్పాటు చేసుకొని,విద్యుత్ శాఖ సూచనలు పాటించాలి. మండపాల ఏర్పాటుతో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని, వినాయక నిమజ్జనం సమయంలో పోలీస్ శాఖ సూచించిన మార్గం, సమయం మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,మండపం వద్ద మరియు నిమజ్జనం సందర్భంగా మద్యం,మత్తు పదార్థాలు వినియోగించరాదని అన్నారు.మండపం పరిసరాలను పరిశుభ్రంగా మరియు సురక్షితంగా ఉంచాలి.భక్తి, క్రమశిక్షణ, ఐక్యతతో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం. ప్రశాంతమైన మరియు సురక్షితమైన వినాయక చవితి ఉత్సవాలకు మీ సహకారం ఎంతో అవసరం అని ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేషన్ ఎస్సై లక్ష్మినారాయణ సూచించారు.

# యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎంఈ ర్యాంప్ అవగాహన కార్యక్రమం

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రామ్ప్(=ఖఅంఅఅస్త్ర ఖఅ ూాఎఎవశ్రీవతీఖఅఅస్త్ర మీవీజు ౖావతీటశతీఝఅఎవ) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఎల్డీఎం వీరన్న విద్యార్థులకు వ్యాపార అవకాశాలు, పారిశ్రామికవేత్తగా ఎదగడం, బ్యాంకింగ్ సేవలు మరియు ఆర్థిక వనరులకు ప్రాప్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కోఆర్డినేటర్ ధనుంజయ్ మరియు జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ విద్యార్థులకు వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, ప్రభుత్వ పథకాలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు, మార్కెటింగ్ మరియు స్వయం ఉపాధి అవకాశాలు గురించి వివరించారు.అనంతరం మనోజ్ కుమార్ విద్యార్థులకు ఆర్థిక అవకాశాలు, వ్యాపార అభివృద్ధి మరియు అందుబాటులో ఉన్న వివిధ సహాయ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామానాయుడు అసిస్టెంట్ మేనేజర్ మహేష్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనా



విధానం, స్వయం ఉపాధి, ఆర్థిక అవగాహన మరియు మార్కెట్ అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు

**దొరల పీడన,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నీడన పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ**

**వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి**



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 10** 1946 ప్రాంతంలో తెలంగాణ ప్రజలను పట్టిపీడిస్తున్న దొరల పీడన, జాగీర్దారుల, పటేల్ పట్వారిల అరాచకాలను, నైజాం రజాకార్ మూకల దోపిడీ దౌర్జన్యాలపై వీరోచితంగా పోరాడి నరహంతకుడు విసునూరు రామచంద్రారెడ్డిని తరిమి కొట్టడంలో కీలకంగా వ్యవహరించిన చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆమె స్ఫూర్తితో నేటి నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి లు అన్నారు. గురువారం రోజు వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కిష్టాపురం గ్రామంలో పుట్టిన చాకలి ఐలమ్మ చిన్ననాటి నుండే దొరల దోపిడీదారుల పీడలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ఆంధ్ర మహాసభ సభ్యురాలుగా చేరి విసునూరు రామచంద్రారెడ్డి దోపిడీ దౌర్జన్యాలు, వెట్టి చాకిరి విముక్తి, భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వన పోరాడిందన్నారు. అతి క్రూరుడుగా ఉన్న విసునూరు రామచంద్రారెడ్డి ఆనాడు ప్రజలపై విపరీతమైన పనులు వేస్తూ శిస్తులు వసూలు చేస్తూ ప్రజల్ని దోచుకోవడం కాకుండా ఆడవారిపై దౌర్జన్యాలు, చేయడానికి చూసి చాకలి ఐలమ్మ సహించలేకపోయిందని గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తూ ఆంధ్ర మహాసభలో సభ్యులుగా చేరి దొరలపై తిరుగుబాటు చేసిన వీర వనిత అన్నారు. ఆమె స్ఫూర్తితో తెలంగాణ పల్లెల్లో అనేక గ్రామాలు దొరలపై తిరుగుబాటు చేశాయని దోపిడీ, పీడనలను ఈ పోరాటం ద్వారా విముక్తి జరిగిందన్నారు ఐలమ్మ పోరాటాన్ని పోరాడిన విధానాన్ని మరుగున పరిచేందుకు ఆమెను ఒక కులానికి పరిమితం చేసే కుట్రలను పాలకవర్గాలు చేస్తున్నాయని ఆమె పోరాట వారసత్వాన్ని ప్రజలకు వివరించాలని నేడు దేశాన్ని ఏలుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ, భారత రాజ్యాంగాన్ని, మార్చేందుకు, వీర తెలంగాణ సాయుద రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న నయా ఉదారవాద బిజెపి పాలనపై ప్రజలు ఆమె స్ఫూర్తితో తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్, బూడిద మనమ్మ, సీనియర్ నాయకులు కొండూరు సత్తయ్య, దయ్యాల మల్లేశం, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ద్యానబోయిన యాదగిరి, కొమ్ము స్వామి, ఐద్వా మండల అధ్యక్షులు కర్నాటి మత్స్యరాణి, పోలేపల్లి హమీద్, జహంగీర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:**




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలని కూడా చూడకుండా పోలీసులతో అసెంబ్లీ ముందు గెంటి వేయించి వికృత చేష్టలకు ఒడిగట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రజల సమస్యలను విన్నవించుకునేందుకు వీలు లేకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే లందర్నీ ఈ అసెంబ్లీ సెషన్ నుంచి సస్పెండ్ చేయడం సరైంది కాదు.ఈ కాంగ్రెస్ అరాచక పాలన ఇంకెన్ని రోజులు, రాష్ట్ర ప్రజలకు గమనిస్తున్నారు ఈ కాంగ్రెస్ పాలన అంతమయ్యే రోజు తొందరలోనే ఉందని యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు.

# సీతారాంపురం గ్రామంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**హెల్పింగ్ సోసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు0:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాపురం గ్రామంలో రజక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా హెల్పింగ్ సోసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. దొరల అరాచకాలకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని రజక సంఘం నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాళీ పద్మ వెంకన్న,ఉపసర్పంచ్ మల్లె పాక నరేష్, కార్యదర్శి విజయ,వార్డ్ సభ్యులు పాచిల్ల శ్రీను,చిలుకూరి మోహన్, మలిపెద్ది సుమతి, మాటూరు శేఖర్, అంగన్వాడి టీచరు వాణిశ్రీ,ఆశ వర్కర్ మొగిలిపాక లావణ్య,బొడిగె కవిత, గోపాలమిత్ర పాలడుగు కిష్టయ్య,గ్రామ ప్రజలు బెంజరి శ్రీశైలం,పాలడుగు సోమయ్య,మొగిలిపాక వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,రజక సంఘం సభ్యులు వెంకటయ్య,రవి, సోమరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# పుల్లాయగూడెంలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం పుల్లాయ గూడెం గ్రామం మహిళా సంఘాలకు సొంత భవనం కల్పించే దిశగా గ్రామంలో కీలక అడుగు పడింది. గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి గురువారం రోజు సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి స్థలాన్ని మాజీ సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ మల్లేష్,ఉప సర్పంచ్ తండ రమేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామస్తులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యమా నిర్మాణ లోపమా..?

**చిలుకూరు మండలం లోని బేతవోలు ఎస్బిఐ బ్యాంకులో అపరిశుభ్రంగా,**

**నిరుపయోగంగా ఉన్నటువంటి టాయిలెట్స్ పట్టించుకోని అధికారులు**

**చిలుకూరు:- సెప్టెంబర్ 10 (మీడియా టుడే )** చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో నిర్వహణ లోపంతో టాయిలెట్స్ నిరుపయోగంగా పడి ఉన్నవి, బ్యాంకు నిర్వాహనకు నిధులు జమవుతున్నాయా లేక జమ అవుతున్న నిధులు సంబంధిత కార్యనిర్వాహణ అధికారులు దుర్వినియోగపరుస్తున్నారా వారి నిర్లక్ష్యం వల్ల బ్యాంకులోని టాయిలెట్స్ ఈ విధంగా ఉన్నవా అని వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు బేతవోలు గ్రామంలో ఉన్నటువంటి ఎస్బిఐ బ్యాంకు కి సుమారు చుట్టుపక్కల ఏడు గ్రామాల నుండి నిత్యం డ్వాక్రా సంఘాల మహిళలు వచ్చి పోతుంటారు, ఖాతాదారులు వచ్చిపోతుంటారు అని నిర్వాహన నిర్లక్ష్యంతో వాటిని వినియోగించడం కష్టంగా ఉందని మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వీటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకొని రావాలని బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అన్నారు



# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రస్తుతం శాసనసభ సమావేశాల్లో పాల్గొంటున్నందున వారి సూచనల మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయులు యువ నాయకులు బత్తుల ఈశ్వర్ గణేష్ తో కలిసి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మౌయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటానికి ప్రతీకగా నిలిచిన వీరనారి అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, రజక సంఘం నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికీ పూలమాల వేసి ఘన నివాళులు



అర్పించిన మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ అరే ప్రశాంత్ గౌడ్‌భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,దొరలపై కొట్లాడిన బహుజన ఆత్మగౌరవ పతాక మహిళా శక్తికి సామాజిక న్యాయ స్ఫూర్తికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ అరే ప్రశాంత్ గౌడ్.

# చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలు

**నడిగూడెం, సెప్టెంబర్10(మీడియా టుడే):-** ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆఫీసు నందు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ జరిగింది దీనిలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మది మరువలేని పాత్ర. ఐలమ్మ పాలకుర్తిలో భూమిని కౌలుకు తీసుకొని వేస్తున్న క్రమంలో దొరలు ఆమె పొలాన్ని పంటని నాశనం చేసే సమయంలో ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు నాయకులు భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి నాయకులు ఐలమ్మ కి అండగా ఉండి పంటను రక్షించి ఇంటికి తోలడం జరిగింది దానిపై దొరలు ఆగ్రహించి ఐలమ్మ ఇల్లును తగలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసిపోయేదాంట్లో మేము ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ఏనుగుల వీరాంజనేయులు తంగేళ్ల లింగయ్య తంగెళ్ల సైదులు కొరట్ల వినయ్ మండవ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య పండిత అవార్డుతో డాక్టర్ చింతకింది మురహరికి ఘన సన్మానం



**మీడియా టుడే,ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** పారంపర్య వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ చింతకింది మురహరికి వైద్య పండిత అవార్డు లభించింది. భద్రాచలంలో నిర్వహించిన పారంపర్య వైద్య మహాసంఘం తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.మహాసభలో యోగ గురువు శ్రీశ్రీ శివస్వామి, పారంపర్య వైద్య మహాసభ అధ్యక్షుడు దొంత యాత్రి మహర్షి తదితరుల చేతుల మీదుగా డాక్టర్ చింతకింది మురహరి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ చింతకింది మురహరి మాట్లాడుతూ పారంపర్య వైద్య విధానాలకు గుర్తింపు తీసుకురావడంతో పాటు, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెద్దలు, పూర్వీకుల నుంచి అందిన వైద్య విజ్ఞానాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షిస్తూ ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన సేవలను గుర్తించి వైద్య పండిత అవార్డుతో సత్కరించిన పారంపర్య వైద్య మహాసంఘం రాష్ట్ర నాయకత్వానికి, యోగ గురువు శ్రీశ్రీ శివస్వామి, దొంత యాత్రి మహర్షి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పారంపర్య వైద్యాన్ని ప్రోత్సహించేందుకు వైద్యులు, పరిశోధకులు,వైద్య నిపుణులు, యువత సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పారంపర్య వైద్య రంగానికి చెందిన పలువురు ప్రతినిధులు, వైద్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలు

**నడిగూడెం, సెప్టెంబర్10(మీడియా టుడే):-**

ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆఫీసు నందు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ జరిగింది దీనిలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మది మరువలేని పాత్ర. ఐలమ్మ పాలకుర్తిలో భూమిని కౌలుకు తీసుకొని వేస్తున్న క్రమంలో దొరలు ఆమె పొలాన్ని పంటని నాశనం చేసే సమయంలో ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు నాయకులు భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి నాయకులు ఐలమ్మ కి అండగా ఉండి పంటను రక్షించి ఇంటికి తోలడం జరిగింది దానిపై దొరలు ఆగ్రహించి ఐలమ్మ ఇల్లును తగలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసిపోయేదాంట్లో మేము ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ఏనుగుల వీరాంజనేయులు తంగేళ్ల లింగయ్య తంగెళ్ల సైదులు కొరట్ల వినయ్ మండవ అనిల్ తదితరులు పాల్గొన్నారు00

## ఎమ్మెల్సీకోదండరాంసార్‌కి మాలలతరుపునధన్యవాదాలు

### నేలకొండపల్లిమండలమాల మహానాడుఅధ్యక్షుడు ప్రకాశం



**నేలకొండపల్లి సెప్టెంబర్10 మీడియా టుడే ప్రతినిధి**

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ కి నేలకొండపల్లి మండల మాల మహానాడుతరపున హృదయ మర్యాద పూర్వక ధన్యవాదాలుతెలిపారు. గురు వారం మాలమహానాడు నాయకులు నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. యస్సీ రోస్టర్ సవరణ విజ్ఞప్తి ని గౌరవించి పెద్దల సభలో రోస్టర్ విషయాన్ని సూటిగా ప్రభుత్వానికి తెలిసేలా మాట్లాడినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గత రెండు రోజులుగా సార్ తోనే జాతీయమాల మహానాడు రాష్ట్ర అద్యక్షుడు పిల్లి సుధాకర్,జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్,దార సత్యం లు, రోస్టర్ రిపోర్ట్ ను అసెంబ్లీ కి వెళ్ళి అందజేశారని. రోస్టర్ సవరణ వరకు మాకు అండగా నిలవాలని ప్రకాశం విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమంలో. నేలకొండపల్లి మండల మాల మహానాడు మాజీ అధ్యక్షులు. బైరం సుందర్రావు. పుల్లోజు పాపయ్య. మండల నాయకులు దాసరి రామచంద్రరావు. గంటెల క్రీస్తు దాసు. మాజీ సర్పంచ్ చిలక బత్తిన వీరబాబు. దుంపల సుధాకర్. బాలస్వామి. తదితరులు ఉన్నారు.

## ఫోర్త్ సిటీలో భూ కేటాయింపుపై బీఆర్‌ఎస్ నేతల పరిశీలన

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 10 న్యూస్**




మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం ఫోర్త్ సిటీలో భూ కేటాయింపులపై బీఆర్‌ఎస్ నేతలు పరిశీలన చేపట్టారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు ఫోర్త్ సిటీ ప్రాంతానికి చేరుకుని భూమిని పరిశీలించారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థకు భూమి కేటాయించారని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. సుమారు రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.7 కోట్లకే కేటాయించారన్న ఆరోపణలపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.భూ కేటాయింపులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని, ప్రజా ఆస్తుల విషయంలో పారదర్శకత పాటించాలని బీఆర్‌ఎస్ నేతలు డిమాండ్ చేశారు. భూమి విలువ, కేటాయింపు విధానం, ప్రభుత్వానికి సంబంధించిన నిర్ణయాలు తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.మహేశ్వరం నియోజకవర్గం -- కందుకూరు మండలం -- ఫోర్త్ సిటీ

## గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 10)**



గద్వాల నియోజకవర్గ రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త అందించింది గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.9 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచుతూ జారీ చేసిన జీవో కాపీని హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గద్వాల నియోజకవర్గంలో రెండు పంటలకు,చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గట్టు ఎత్తిపోతల పథకం, గుడ్డెందొడ్డి రిజర్వాయర్‌కు నిధులు కేటాయించడం సంతోషకరమని తెలిపారు. సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జూపల్లి కృష్ణారావులకు గద్వాల ప్రజలు రైతుల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు ఆలూరు రామయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం లో అంగన్వాడి రెండు పోస్టులు 71 మంది దరఖాస్తులు డి డబ్ల్యు ఓ.మల్లేశ్వరి

**భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 10**



గణపురం మండలం చెల్పూర్, బుద్ధారం గ్రామపంచాయతీలో అంగన్వాడి ఉద్యోగాలకు 71 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో బుద్దారం 3 అంగన్వాడి కేంద్రాలకు ఎస్సీ 35 మంది తిమ్మాపూర్ 2 కేంద్రాలకు బీసీ-ఏ 36 మంది దరఖాస్తులు చేసుకున్నారు. డి డబ్ల్యూ ఓ ఆధ్వర్యంలో బుద్ధారం గ్రామపంచాయతీ నోటీస్ బోర్డు మీద దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను బోర్డుపై అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యూ ఓ మల్లేశ్వరి,చెల్పూర్ సూపర్వైజర్ రజిత,బుద్ధారం గ్రామ కార్యదర్శి మరుపట్ల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# దళితులు తాకిన ఫామ్ హౌస్ నేల మలినమైందని పసుపు నీళ్లుజల్లించిన కెసిఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్లరమేష్ మాదిగ డిమాండ్ చేశారు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అండ్ ఎమ్మెల్సీలు నల్ల టీ షర్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్తున్న వారిని అడ్డుకున్న పోలీస్ వాళ్లపై దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగి దౌర్జన్యానికి పాల్పడుతూ అదే సమయంలో శాసనసభాపతి అయిన స్పీకర్ గడ్డం ప్రసాద్కుని కూడా అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును బర్తరపు చేయాలని తెలంగాణ వ్యాప్తంగా దళితులు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేస్తున్న సందర్భంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మాల మాదిగలు ఏకమై కేసీఆర్ ఫామ్ ముట్టడించి మీరు ఆ సంఘటనకు బాధ్యత వహించాలని నిరసన కార్యక్రమం చేసిన సందర్భంలో చేసి వెళ్లిపోయిన తర్వాత దళితులు తాకిన ఫామ్ హౌస్ ప్రాంగణం అపవిత్రమైందని పసుపు నీళ్లతోశుద్ధి చేయించడం అంటరానితనాన్ని పెంచి పోషించడమేనని వారు విమర్శించారు. ఎందుకంటే కెసిఆర్ కు దళితులపై ఉన్నది ప్రేమ కాదు వివక్షానీ అర్థమైతుంది అన్నారు.



ఎందుకంటే తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదు. దళితులను వంచించి మోసం చేయటానికి ఇది నిదర్శనమని వారన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ పత్రిక ముఖంగా దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే జిల్లావ్యా ప్తంగా మాల మాదిగలు ఏకమై దిష్టిబ ొమ్మలు తగలపెడతామని మరొకసారి కెసిఆర్ ఫామ్ హౌస్ ను వేలాది మందితో ముట్టడిస్తామని తెలియజేశారు.

# గీతంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 10 :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు చెందిన అప్లైడ్ సైకాలజీ విభాగం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ఆత్మహత్యల నివారణపై బహిరంగ చర్చలను ప్రోత్సహించడం లక్ష్యంగా పలు కార్యక్రమాలతో సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పాటించింది.'ఆత్మహత్యలపై కథనాన్ని మార్చడం', 'చర్చను ప్రారంభించండి' అనే ఇతివృత్తంతో, మానసిక ఆరోగ్యంపై నెలకొన్న మౌనాన్ని ఛేదించడం, అలాగే వ్యక్తులు సహాయం కోరడానికి సౌకర్యవంతంగా భావించే సహాయక వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పారు. భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్య సవాళ్లు, మద్దతు, ఆశ, ఆత్మహత్యల నివారణ వంటి అంశాలను అన్వేషించే ప్రదర్శనలు, కళాకృతులు, ఇతర సృజనాత్మక వ్యక్తీకరణల ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ చొరవ గీతం సమాజాన్ని సంభాషణలు ప్రారంభించడానికి, కళంకాన్ని సవాలు చేయడానికి, భావోద్వేగ బాధలను అనుభవిస్తున్న వారి పట్ల సానుభూతి, అవగాహనను పెంపొందించడానికి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమాల ద్వారా, అప్లైడ్ సైకాలజీ విభాగం ప్రాంగణం అంతటా మరింత అవగాహన కల్పించడానికి, శ్రద్ధ, అనుబంధం, మద్దతు సంస్కృతిని ప్రోత్సహించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి

**చిలుకూరు:-సెప్టెంబర్ 10 (మీడియా టుడే )**

చిలుకూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి సమర్పించుకుంటూ పెద్దలు ఆమె చేసిన త్యాగాన్ని మరి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాను వహించినటువంటి బాధ్యతని గుర్తు చేస్తూ ఈ విధంగా స్మరించుకున్నారు. చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారుని వీర వనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య గారు నేడు ఆమె వర్ధంతి సందర్భంగా చిలుకూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆఫీసు దగ్గర జరిపిన కార్యక్రమంలో చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు సిరాపురపు శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాహెబలి గ్రామ కార్యదర్శి చెలివేరు ఆంజనేయులు,కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్



ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య గారు,ణవీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ రావుగారు, కాటూరి అంకుల్,రాములు, వెంకటి, అంజయ్య , సిద్ధార్థ, రామలింగయ్య, సైదులు పాల్గొనడం జరిగింది

# అంతర్జాతీయ క్రీడాపోటీలలో రాణించిన గీతం విద్యార్థిని

### పికిల్ బాల్ ప్రపంచ కప్ 2026లో రెండు పతకాలు సాధించిన బీబీఏ తొలి ఏడాది విద్యార్థి ఆశ్రిత



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 10 :**

వియత్నాంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ పికిల్ బాల్ ప్రపంచ కప్ 2026 పోటీలలో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, బీబీఏ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల రెండు పతకాలు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. 18 ఏళ్ల లోపు విభాగంలో పోటీపడిన ఆశ్రిత, అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, బాలికల సింగిల్స్ లో రజత పతకాన్ని, డబుల్స్ లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఒక అంతర్జాతీయ క్రీడా పోటీలలో సింగిల్స్, డబుల్స్.. రెండింటిలోనూ పతకాలు సాధించడం ఒక గొప్ప ఘనత. ఇది ప్రపంచ వేదికపై రాణించాలనే ఆమె ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదల, సంకల్పానికి నిదర్శనం. ఆశ్రిత సాధించిన ఈ విజయం ఆమె కఠోర శ్రమ, నిబద్ధత, పికిల్ బాల్ పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. ఆమె విజయం, చదువుకు అతీతంగా రాణించడం, సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే అవకాశాలను అందిపుచ్చుకోవడం ప్రాముఖ్యతను కూడా చాటి చెబుతోంది. ఒక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమంలో గీతంకు ప్రాతినిధ్యం వహించడం ద్వారా, ఇతర రంగాలలో రాణించాలని ఆకాక్షించే తోటి విద్యార్థులకు ఆమె స్ఫూర్తిగా నిలిచారు. గీతం నాయకత్వం, ఆశ్రిత సాధించిన ఈ అద్భుత విజయానికి అభినందించి, ఆమె అంకితభావం, క్రీడా స్ఫూర్తి, శ్రేష్ఠత పట్ల నిబద్ధతను ప్రశంసించింది. ఆమె మరిన్ని విజయాలను సాధించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ప్రోత్సహించారు. వియత్నాంలో తన అద్భుతమైన ప్రదర్శనతో, ఆశ్రిత వర్ధమాన యువ క్రీడాకారులకు ఒక గొప్ప ప్రమాణాన్ని నెలకొల్పింది. అంకితభావం, పట్టుదల, నిరంత కృషితో ఆశయాలను అంతర్జాతీయ వేదికపై విజయాలుగా మార్చుకోవచ్చని ఆమె ప్రస్థానం నిరూపిస్తోంది.

# యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (సెప్టెంబర్ 10)**

గద్వాల జిల్లాలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకెళ్తోందని భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కేటి దొడ్డి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకాడమిక్ బ్లాక్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టాఫ్ క్వార్టర్స్, తదితర భవనాల పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. స్కూల్ పూర్తి డిజైన్ మ్యాప్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఒప్పందం ప్రకారం భవన నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసి అప్పగించాల్సిందిగా సంబంధిత గుత్తేదారును ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై తహసిల్దార్ తో మాట్లాడారు. మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశాక నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. అవసరమైన వారికి కులధృవీకరణ పత్రాలను రెండు రోజుల్లోనే మంజూరు చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డు గది తో పాటు వివిధ విభాగాల్లో తిరిగి సిబ్బంది విధులపై ఆరా తీశారు. భూభారతి, సాదా బైనమా, తదితర దరఖాస్తులను పెండింగ్ లో



ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ కరుణాకర్, ఎంపీడీవో రమణారెడ్డి, టీజీ డబ్ల్యూఐడిసి ఏఈ మోహన్ రెడ్డి, తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలే స్ఫూర్తిగా.. ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 10):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఉ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం



ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి చాకలి ఐలమ్మ పోరాటం గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, గౌరీ శంకర్, సుంకరి బాలరాజ్, అశోక్, కేతపల్లి వెంకటేష్, పర్వతాలు, గిరి తదితరులు పాల్గొన్నారు

## తుమ్మన్ పేట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 10):**
అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు గురువారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం తుమ్మన్‌పేట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు అనిల్ గౌడ్,రాజు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి రావు ,జీపీ ఓ, కారోబార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగాప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని. తెలిపారు.

## అమ్రాబాద్ మండలం మాచారం గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ ఎండి ఖలీల్ పాషా.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 10):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో నిర్వహిస్తున్న భూముల రి సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి గురువారం ఉదయం అడిషనల్ కలెక్టర్ ఎండి. ఖలీల్ పాషా మాచారం గ్రామాన్ని సందర్శించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి కోరే రేణయ్య, సర్పంచ్ పుష్ప, ఉప సర్పంచ్ అనిత, సింగల్ విండో డైరెక్టర్ జగన్, జీపీఓ బాలస్వామి వీడిఓ పద్మ రామాంజనేయులు రాజలింగం, జైపాల్, బాలకిష్టయ్య, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 10**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో ఈ రోజు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామీణ ప్రాంతంలో సాధారణ గృహిణిగా ఉంటూనే ఆనాడు జరుగుతున్న అరాచకాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నట్లే, చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేవారని గుర్తుచేశారు.కానీ నేటి ఈ ప్రభుత్వం మహనీయులను మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ ప్రాంతానికి చెందిన మహనీయులు, ఉద్యమకారుల జయంతి, వర్ధంతులను ఘనంగా నిర్వహించి వారి సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మహిళా శక్తికి ప్రతీక కాకతీయ రుద్రమదేవి వారసత్వ స్ఫూర్తితో అన్యాయాలకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మకు ఘనమైన నివాళులర్పించారు.ఆమె భౌతికంగా లేకపోయినా,ఈ భూప్రపంచం ఉన్నన్ని రోజులు ప్రజల హృదయాల్లో ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

## గ్రామాల తరలింపు పై అపోహలు వద్దు డీఎఫ్ఓ రేవంత్ చంద్ర



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 10):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం, పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామ సరిహద్దు ప్రాంతానికి అమ్రాబాద్ మండలానికి చెందిన నాలుగు గ్రామాల తరలింపుపై జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మాధ్యమాలలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని గ్రామాల తరలింపు చట్టబద్ధంగా ఉంటుందని, రెవెన్యూ పట్టాలను ఈనెల ఆఖరిలోగా ఇస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారు పనులు మొదలు పెట్టుకోవాలని కోరారు.

# తెలంగాణ హక్కుల బావుటా. ఐలమ్మ!

### సెప్టెంబర్10న చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం



**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీడియా టుడే ప్రతినిధి**
అది దేశమంతా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఒక్కట వుతున్న సమయం. స్వాతంత్ర్య పోరాట వీరులకు జనం నీరాజ నాలు పడుతున్నారు.కానీ, ఇటు దక్కన్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ, అది చేపట్టిన కార్యక్రమాల మీద తీవ్రమైన నిర్భంధం అమలైంది. నిజాంను వ్యతిరేకించే ఏ వ్యక్తి, సంస్థనైనా క్రూరంగా అణిచివేయటమే లక్ష్యంగా రజాకార్లు పనిచేశారు. గ్రామాల్లోని దొరల చేతుల్లో చిన్నకులాల ప్రజలు, చేతి వృత్తిదారులు అరిగోస పడుతున్న కాలమది. తెలంగాణ పల్లెల్లోని దేశ్‌ముఖ్‌లు, దొరలంతా నిజాం అనుచరులుగా ఉంటూ అక్కడి భూమితో బాటు ప్రజల మీదా పెత్తనం చేసేవారు. దీంతో వారి దయమీదనే గ్రామంలోని శ్రామిక వర్గాల ప్రజల బతకాల్సిన దుస్థితి. ఆ సమయంలో ఆ దొరల దుర్మార్గాలను ధైర్యంగా నిలదీసి, వారందరికీ దన్నుగా నిలిచిన నిజాంకు వ్యతిరేకంగా జనాన్ని సమీకరించి పోరుబాట పట్టించిన వీరనారి.. ఐలమ్మ.ఆకలికి అతి చేరువలో ఉండే చాకలి కులంలో 1895లో మల్లమ్మ, సాయిలు దంపతులకు ఐలమ్మ జన్మించింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం ఈమె పుట్టిన ఊరు. అతిపిన్న వయస్సులోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సింహాతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. పెద్ద కుటుంబం కావడంతో పూటగడవడం కష్టంగా ఉండేది. వృత్తి పని చేసినా సరైన భుక్తి లేకపోయేది. దీంతో బట్టలు ఉతకటంతో బాటు కూలీనాలీ చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. ఆ సమయంలోనే 1944లో భువనగిరిలో రావి నారాయణ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. నల్ల నరసింహులు, ఆరుట్ల రామచం ద్రారెడ్డి వంటి నేతలంతా కలిసి 1945లో పాలకుర్తి కేంద్రంగా ఆంధ్ర మహాసభ శాఖను ఏర్పరిచారు. స్థానిక నేతల మీద నిర్బంధం ఉండటంతో వీరంతా ఐలమ్మ ఇంటినే కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగించేవారు. తొలిరోజుల్లో నేతలు, కార్యకర్తలకు తన ఇంట ఆశ్రయమిచ్చి, భోజన వసతి కల్పించటమే ఐలమ్మ బాధ్యతగా ఉండేది. తర్వాతి రోజుల్లో మహాసభకు గట్టి మద్దతుదారుగా మారింది.ఆ సమయంలో పాలకుర్తి ప్రాంతానికి రజాకార్ల తరపున ఉపసేనానిగా ఉన్న విసునూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో 60 గ్రామాలలో పాలన సాగేది. ఈ గ్రామాల్లోని వీరి ప్రతినిధులు.. ప్రజల ధన, మాన, ప్రాణాలను దోచుకోవడం, ఎదురు తిరిగితే హత్య చేయటం, బాలింతల పాలను పిల్లలకు ఇవ్వకుండా పిండి పారబోయించడం, మహిళలబట్టలూడదీయించటం, వంటి హేయమైన పనులు చేసేవారు. రైతుల పంట పొలాలు, పశువులను లాక్కోవటం, వెట్టిచాకిరీ చేయించుకోవడం, గృహ దహనాలు, లూటీలూ సామాన్య విషయాలుగా ఉండేవి. తన భద్రత, తిరుగుబాటు చేసేవారిని అణిచివేసేందుకు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, విసునూరులో.. రజాకార్లతో మాట్లాడి పోలీస్ స్టేషన్‌నూ పెట్టించాడు. దీంతో గ్రామాల్లోని దొరల బాధితులంతా.. ఆంధ్రమహాసభలో చేరటమో, మద్దతుగా ఉండటమో చేయటం మొదలుపెట్టారు. దీంతో ఆ దేశ్‌ముఖ్ మహాసభను అంతం చేయాలని కంకణం కట్టుకున్నాడు .ఈ క్రమంలోనే 1945 ఫిబ్రవరిలో పాలకుర్తి జాతర వచ్చింది. ఈ జాతరకొచ్చే జనానికి ఆంధ్రమహాసభ ఎజెండాను తెలపాలనే ఉద్దేశంతో పాలకుర్తి కార్యకర్తలంతా ఆరుట్ల రామచంద్రారెడ్డిని అతిథిగా ఆహ్వానించారు. దీనికోసం వారు నిజాం ప్రభుత్వం నుంచి అనుమతీ పొందారు. కానీ, విసునూరు దేశ్‌ముఖ్ ఈ సభ విజయవంతమైతే, జనం తనమీద తిరగబడతారని భావించి, ఆరుట్ల రామచంద్రారెడ్డిని చంపేందుకు 60 మంది గూండాలను పాలకుర్తికి పంపాడు. వారంతా సభా ప్రాంగణంలో రచ్చ చేయటం, రక్షణ కల్పించాల్సిన పోలీసులు దేశ్‌ముఖ్ ఆదేశాల మేరకు మౌనం వహించటంతో ఆ సభ రద్దైంది. దీంతో అక్కడికి చేరిన నేతలు, కార్యకర్తలంతా తలోదిక్కు పోయారు. ఈ సమయంలో దేశ్‌ముఖ్ ప్రతినిధి ఒకరు.. మహాసభ వాలంటీర్ల రక్షణలో ఉన్న ఆరుట్ల రామచంద్రా రెడ్డి తలదాచుకున్న ఇంటిని గుర్తించి, రాత్రివేళ గుండాలతో వెళ్లి ఆ ఇంటిపై దాడిచేశారు. అయితే, వీరి రాకను ముందే గుర్తించిన వాలంటీర్లు ఆ గూండాలపై తిరగబడి,వచ్చిన దేశ్‌ముఖ్ ప్రతినిధి తల పగలగొట్టారు. దీనిపై దేశ్‌ముఖ్.. ఐలమ్మ భర్త నర్సింహ, ఆమె ముగ్గురు కొడుకులు, ఆరుట్ల రామచంద్రారెడ్డితో సహా 12మందిని నిందితులుగా చెబుతూ కేసు పెట్టగా, 10 మందిని అరెస్టు చేసి విసునూరు పోలీసు స్టేషన్‌కు తరలించగా, సుబ్బా రావు, ఆరుట్ల రామచంద్రారెడ్డి పాలకుర్తి ప్రాంతంలోని కొండాపురంలోని గిరిజన ఇండ్లల్లో తలదాచుకున్నారు. ఆంధ్రమహాసభ నేతలు, కార్యకర్తలకు స్థానికంగా ఆశ్రయం కల్పిస్తున్న ఐలమ్మను పాలకుర్తిలో ఉండకుండా చేసేందుకు దేశ్‌ముఖ్ మరో ప్లాన్ వేశాడు. పాలకుర్తి గ్రామ పట్వారీని ఆమె ఇంటికి పంపి కుటుంబసమేతంగా నాగళ్లతో వచ్చి తమ పొలా.. పొలాల్లో పనిచేయాలని ఆదేశించాడు. దీనికి ఆమె నిరాకరించగా, రెచ్చిపోయిన పట్వారీ, పాలకుర్తిలోని ఆంధ్రమహాసభ నేతలు, కార్యకర్తల ఇళ్లన్నీ కూల్చివేయటమే గాక వారి పొలాలను స్వాధీనం చేసుకుంటానని బహిరంగంగా హెచ్చరించాడు. దీంతో రెచ్చిపోయిన మహాసభ నేతలు, కార్యకర్తలు గ్రామంలోని పట్వారీ ఇంటిని గునపాలతో కూల్చిపారేశారు. పట్వారీ వీరి దెబ్బకు ఊరు విడిచి పారిపోగా, కార్యకర్తలు ఆ ఇంటిస్థలాన్ని దున్ని మొక్కజొన్న విత్తనాలు నాటటమే గాక, ఆ పంటను ఊరంతా కలిసి ఉమ్మడిగా మంటల్లో వేసి కాల్చుకుతిన్నారు. దీంతో ఐలమ్మ కుటుంబంపై దేశ్‌ముఖ్ పగ మరింత పెరిగింది. ఆ రోజుల్లోనే ఐలమ్మ కులవృత్తి చేసుకుంటూనే, పాలకుర్తిలోని పొలాన్ని కౌలుకు తీసుకొని పంట వేసింది. ఆ పొలం పొరుగూళ్లో ఉండే కొండల్ రావుది.సరిగ్గా పంట కోతకు వచ్చిన సమయంలో విసునూరు దేశ్‌ముఖ్ ఆ పొలం అసలు యజమానిని బెదిరించి ఒకఒప్పందంరాయించుకున్నాడు. ఆ పొలాన్ని తాను దేశ్‌ముఖ్‌కు కౌలుకివ్వగా, దానిని ఐలమ్మ ఆక్రమించుకుని పండించుకుంటోందన్నట్లు అందులో ప్రస్తావించారు. వెంటనే.. పట్వారీని బందోబస్తుతో పాలకుర్తి పంపి, ఐలమ్మ సాగుచేసే పొలం దేశ్‌ముఖ్ కింద ఉందని, కనుక ఈ పంటమీద హక్కు ఆయనదేనని చాటింపు వేయించాడు. దీన్ని ఐలమ్మ ఆంధ్రమహాసభ కేంద్ర కమిటీ పెద్దలకు చెప్పగా, వారు పంటను కాపాడేందుకు భీమిరెడ్డి నరసింహారెడ్డి, నల్ల ప్రతాప్ రెడ్డి , ఆరుట్ల రామచంద్రా రెడ్డిలను సూర్యాపేట నుంచి పాలకుర్తి పంపారు. వీరు మరో 15 మందితో ఐలమ్మ పొలానికి పోయి, అక్కడ మాటువేసి, పంటకోసేందుకు వచ్చిన దేశ్‌ముఖ్ గూండాల మీద కొడవళ్లు, కర్రలతో దాడిచేసి వారిని నిలువరించారు. ఇదే సమయంలో కొందరు కార్యకర్తలు కోసి కట్టలు కట్టిన పంటను ఐలమ్మ ఇంటికి చేర్చారు. దొర గుండాలు ఐలమ్మ ఇంటిపై దాడిచేయగా, ఆమె రోకలి బండను చేతబుచ్చుకుని వారిపై తిరగబడటంతో వారంతా పలాయనం చిత్తగించారు.దీంతో మరోసారి పరాభవానికి గురైన దేశ్‌ముఖ్ ఐలమ్మ కుటుంబీకులను, సూర్యాపేట నుంచి వచ్చిన ఆంధ్ర మహాసభ కార్యకర్తలను అరెస్టు చేయించి, చిత్రహింసలకు గురిచేసినా, ఐలమ్మ ఆంధ్రమహాసభ వెంటే నిలిచింది తప్ప దొరల ముందు తలొంచలేదు. ఈ ఘటనపై నమోదైన కేసును కొండా లక్ష్మణ్ బాపూజీ కోర్టులో వాదించి, ఐలమ్మకు అండగా నిలిచారు. నాడు ఐలమ్మ సాధించిన ఈ విజయం హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న నిజాం వ్యతిరేకుల్లో గొప్ప స్ఫూర్తిని నింపి హైదరాబాద్ సంస్థానం విముక్తికి బాటలు పరిచింది. నాటి పోరాటాన్ని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు తన పుస్తకంగా వివరంగా ప్రస్తావించగా, దిగ్గజ కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య తన జీవిత చరిత్ర 'విప్లవ పథంలో నా పయనం'లోనూ ప్రస్తావించారు. నిజాంకు వ్యతిరేకంగా ఇంత పెద్ద పోరాటం చేసిన ఐలమ్మకు తర్వాత వచ్చిన ప్రభుత్వాల నుంచి ఎలాంటి గుర్తింపూ దక్కలేదు. చివరికి.. స్వాతంత్ర్య సమరయోధుల ఫించన్‌కూ ఆమె నోచుకోలేదు. ఒక సాధారణ రైతుగా, అత్యంత సామాన్య జీవితం గడిపిన ఐలమ్మ 1985 సెప్టెంబరు10న.తన 90వఏట కన్నుమూశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 10)**
సెప్టెంబర్ 17 -- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనీ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వాతంత్ర్య పోరాటం రజాకార్ల వ్యతిరేక ఉద్యమం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ప్రజలకు తెలియజేసేలా విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.జిల్లా మండల కేంద్రాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ స్వాతంత్ర్య సమరయోధుల స్మరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు విద్యార్థులు యువతకు తెలంగాణ విమోచన చరిత్రపై అవగాహన కల్పించేలా చారిత్రక కార్యక్రమాలు వ్యాసరచన ప్రసంగాలు తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించి తెలంగాణ చరిత్ర త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే శ్యామ్ రావ్ పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్



ఇసాక్ కౌన్సిలర్ చంద్రశేఖర్ శాలన్న బీజేపీ సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి పరమేశ్వర్ రెడ్డి పాండు సద్దల కృష్ణ ఎర్ర బీమ్ రెడ్డి దేవేందర్ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యనాయక్



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 10):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల కమిటీ సీపీఎం (భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు) ఆధ్వర్యంలో తెలంగాణ వీర యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేశ్య నాయక్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ దేశ్య నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పోరాడిన వీరనారి అని, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందని అన్నారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటికీ పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. భూమి, ఉపాధి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఐక్య ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలుకొనసాగిస్తామని కామ్రేడ్ దేశ్య నాయక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు, సిపిఎం నాయకురాలు నిర్మల, సిపిఎం సీనియర్ నాయకులు జి పర్వతాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ పోటీల్లో స్థానం సంపాదించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 10:రామన్నపేట,ప్రతినిధి**
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర్ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన యోగా పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు సిహెచ్. రాజు, వి. చందు, కె.దుర్గా మహేష్, కె. శ్రీనివాస్, పి. నవీన్ ప్రథమ స్థానమును సంపాదించారు. వీరిలో సిహెచ్. రాజు, వి.చందు, కె.దుర్గా మహేష్ జాతీయస్థాయిలో గుజరాత్ లోని గోకుల్ గ్లోబల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించబడే యోగా పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వ్యాయామ విభాగం అధిపతి డాక్టర్ ఎం. రవీందర్ రావుతో పాటు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### .నర్సంపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వరంగల్ జిల్లాలో రజక సంఘం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు పెండెం రామానంద్ రామానంద్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంబి వంశీ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, కౌన్సిలర్ పున్నం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కొల్లూరి శ్రీహరి, మోటం రవికుమార్, పెద్దపెల్లి శ్రీనివాస్, ఓర్సు సాంబయ్య, గుడికందుల సదానందం, కొల్లూరి భాస్కర్, మేరుగు కిరణ్ యాదవ్, నాగేల్లి సారంగం గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, కొల్లూరి రాజు, నేదునూరి రాజు, రాయరాకుల శ్రీనివాస్, శంకరభక్తుల శివ, రామగొని సుధాకర్ పాల్గొన్నారు. లిబీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలాగే బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పాలకుర్తి గడ్డ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పుకణిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, తక్కలపెల్లి రవీందర్ రావు, నామాల సత్యనారాయణ, గోనె యువరాజు, నాడెం శాంతి కుమార్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి, దొమ్మటి సంతోష్, నాగిశెట్టి ప్రసాద్, వాసం సాంబయ్య, బండి ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, మోతే తిరుపతిరెడ్డి, తాళ్ల పెల్లి రాంప్రసాద్, గందె చంద్రమౌళి, బైరి తిరుపతిరెడ్డి, పులిగిల్ల యాదగిరి, బీరం నాగిరెడ్డి, మంద ప్రసాద్, కందికొండ శ్రీనివాస్, రాయరాకుల సారంగం, కొల్లూరి లక్ష్మీనారాయణ, సంపంగి సాలయ్య, పైసా ప్రవీణ్, గుండెబోయిన శివకోటి, మచ్చిక రాజు, ఎదరబోయిన రామస్వామి, రాపర్తి బిక్షపతి, ఎస్.కె ఇర్ఫాన్, దోర్నాల రవి, తోటకూరి సదానందం, బైరి నాగరాజు, బగ్గీ రాజు, పటూరి రాజయ్య, వేల్పుల శ్రీను, వేల్పుల సురేష్, గాయ శ్రీకాంత్, నాడెం రామకృష్ణ, సుందరగిరి క్రాంతి, దినేష్, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోడ్డు డివైడర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు. మహబూబ్‌నగర్

**మీడియా టుడే (సెప్టెంబర్ 10)'-**



రోడ్డు డివైడర్ ఢీకొని వ్యక్తి తలకు తీవ్ర గాయాలైన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండేడ్ మండలం పరిధిలోని రంగారెడ్డిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా జానంపేట మండలంలోని ప్రభుత్వ స్కూల్లో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తిరుపతయ్య తన అవసర నిమిత్తం మహబూబ్‌నగర్ నుంచి కోస్గి మండలం బొల్లన్పల్లి గ్రామానికి వెళ్లి , తిరిగి వస్తుండగా రంగారెడ్డి పల్లి గ్రామంలో అకస్మాత్తుగా రోడ్డు డివైడర్ను ఢీకొని తలకు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108 సమాచారం అందించారు. దానితో అత్యవసర వాహన సిబ్బంది ఈఎంటి స్వాతి, పైలెట్ అక్బర్ సకాలంలో స్పందించి వారికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు వారి దగ్గర నుంచి తీసుకున్న విలువైన డాక్యుమెంట్స్, చేతి గడియారం,250 రూపాయలు. డాక్టర్ సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ విధంగా ప్రజల అత్యవసర సమయంలో సేవలందిస్తూ ఎంతోమంది ప్రజల మనసులు పొందుతూ 108 వాహన సిబ్బందిని గ్రామస్తులు, నాయకులు, వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి



**తానూర్,సెప్టెంబర్ 10( ):**
మండలంలోని ఎల్వత్, కోలూర్ గ్రామాలలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.వి. రమణ పర్యటించారు. రైతులతో కలిసి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, నాణ్యమైన దిగుబడులు సాధించడానికి యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి జావిద్ పాషా, విస్తరణ అధికారి మోహిని మియా, సర్పంచ్ మాదవరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక అభివృద్ధికి మూడేళ్ల సమగ్ర ప్రణాళిక

### సోమశిల, నల్లమల్ల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 10):**
కలెక్టర్ తో పాటుగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రేవంత్ చంద్ర గారు, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా టూరిజం శాఖ అధికారి కల్వరాల నరసింహ డీపీవో శ్రీరాములు , డీఈవో రమేష్ కుమార్ , డీఎస్ఓ సీతారామ్ నాయక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు మూడేళ్ల సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. జిల్లాలోని సోమశిల, నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతాలతో పాటు ఇతర పర్యాటక ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి కి వివరించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు, జ్ఞాన భారతం మిషన్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, సంబంధిత జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాకు సహజ, చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోమశిల, నల్లమల్ల అటవీ ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా గుర్తించి, వాటి ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి చేయాల్సిన పనులను నిర్దేశిస్తామని చెప్పారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, సందర్శకుల సౌకర్యాలు, రహదారులు, ప్రచారం తదితర అంశాలను కార్యాచరణ ప్రణాళికలో పొందుపరచనున్నట్లు తెలిపారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో సందర్శకులు వచ్చేలా ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో ప్రభుత్వ వనరులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు, సీఎస్ఆర్ నిధులు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం వంటి అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా జిల్లాలోని చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, ఇతర ప్రాంతాల్లో అందు బాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను గుర్తించి సంరక్షించడంతో పాటు డిజిటలైజ్ చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. తెలుగు, ఉర్దూ, ఇతర భాషలకు సంబం ధించిన ప్రాచీన గ్రంథాలు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయో గుర్తించి సమగ్ర వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను డిజిటలైజ్ చేయడం ద్వారా వాటిని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు, జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని, ఆయా రంగాల్లో నైపుణ్యం కలిగిన పండితులు, భాషా నిపుణుల సేవలను వినియోగించుకోవాలని అధికా రులకు కలెక్టర్ సూచించారు.జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు పెట్టుబడిదారులను గుర్తించి వారితో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ భూములు, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 142 వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, ప్రచార కార్యక్రమాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి జిల్లాకు మూడేళ్ల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతాలు, చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక వసతులు, పెట్టుబ డులు, సందర్శకుల సౌకర్యాలు, ప్రచార కార్య క్రమాలను కాలపరిమితులతో అందులో పొందుప రచాలని ఆదేశించారు.సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాల్లోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి, ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులపై సమగ్ర సర్వే చేపట్టాలని సూచించారు రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాల్లో 16 వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి రూ. 8.45 కోట్ల నిధులతో చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఆయా వారసత్వ ప్రదేశాలను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతాం

### వట్టిపల్లి రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**జగదేవపూర్, సెప్టెంబర్ 10 (మీడియా టుడే):**
జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రజక సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె చేసిన పోరాటాలను, సమాజం కోసం అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.చాకలి ఐలమ్మ పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప వీరనారి అని పలువురు పేర్కొన్నారు. ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, అన్యాయానికి ఎదిరించే స్ఫూర్తి నేటి తరానికి కూడా ఎంతో అవసరమని అన్నారు.అనంతరం రజక సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వడ్లకొండ భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా కొమ్మాట ఉప్పలయ్య, కోశాధికారిగా నర్సింహులు, క్యాషియర్‌గా గణేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధికి వారు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

**ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం**

ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు కొమ్మాట ఉప్పలయ్య మాట్లాడుతూ, చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, హక్కుల కోసం ఐక్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.సమాజంలో మహిళలకు గౌరవం, సమాన హక్కులు కల్పించేందుకు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని తెలిపారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని సూచించారు.రజక సంఘం సభ్యులంతా ఐకమత్యంతో కలిసి పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. రజకుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి




పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రజక వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, సంఘ సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు.వట్టిపల్లి గ్రామంలో రజక సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి సభ్యుడు సహకరించాలని నూతన కార్యవర్గ సభ్యులు కోరారు. సంఘంలో ఐక్యత, పరస్పర సహకారం, క్రమశిక్షణతో పనిచేస్తే రజకుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, నూతన కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లాస్‌ఖాన్‌పేట తండాలో మంచినీటి సరఫరా సమీక్ష

### VB-GRAMG(వికసిత్ భారత్ గ్రామీణ్ రోజుగార్ గ్యారెంటీ )పనులపై గ్రామసభ



**నడిగూడెం, సెప్టెంబర్ 10(మీడియా టుడే)-:**
ఎక్లాస్‌ఖాన్‌పేట తండా: గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, స్వచ్ఛమైన తాగునీరు అందించడం, గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించడం లక్ష్యంగా సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి -- డా. వెంకట రమణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామంలోని మంచినీటి సరఫరా వ్యవస్థను మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ మణికంఠ, ఏఈఈ సతీష్, మిషన్ భగీరథ ఇంట్రా డీఈ దేవా బిక్షం, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ అభినయ్ పరిశీలించారు. నీటి సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడంతో పాటు, నీటి నాణ్యతను పరిశీలించేందుకు నమూనాలను సేకరించి మిషన్ భగీరథ ల్యాబ్‌లో పరీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. అదేవిధంగా ఎదీ+=ూవీ+ పథకం కింద చేపట్టాల్సిన గ్రామాభివృద్ధి పనుల గుర్తింపుపై గ్రామసభలో చర్చించారు. గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక పరిస ్థితులను పరిగణనలోకి తీసుకుని ఇంకుడు గుంతలు, పంట నీటి కుంటలు, సామాజిక ఇంకుడు గుంతలు, పశువుల కొట్టాలు, సాగునీటి కాల్వల మరమ్మతులు, మర్గుడొడ్లు తదితర పనులను గుర్తించారు .గుర్తించిన పనుల అవసరం, ప్రాధాన్యతలను సమీక్షించి, ప్రజలకు అత్యవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి గ్రామసభ తీర్మానం చేయాలని నిర్ణయించారు. నీటి సంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ, గ్రామీణ మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామసభలో నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి -- డా. వెంకట రమణ మాట్లా డుతూ, గ్రామ ప్రజల అవసరాలకు అనుగు ణంగా అభివృద్ధి పనులను గుర్తించి, సంబ ంధిత శాఖల సమన్వయం చేసుకుంటూ వాటి అమలుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాంబాబు, మిషన్ భగీరథ ల్యాబ్ సిబ్బంది బాలకృష్ణ, వార్డు సభ్యులు లావుడ్య కౌసల్య, ధరావత్ మధార్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు హెల్పర్ భద్రయ్య, లైన్‌మెన్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 10 :**
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం కార్యాలయం వద్ద చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు మహేష్, సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, సెప్టెంబర్11, 2026

# రైతు సంఘం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

## మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి పిలుపు



**తొర్రూర్,సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 12న నిర్వహించనున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం సంఘం కార్యాలయంలో కొత్త వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా 3వ మహాసభలకు రైతులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మట్టపల్లి కుమార్, జన్నపరెడ్డి జితేందర్ రెడ్డి, ఉమ్మగాని యాకయ్య, ధరావత్ యాకన్న, ఎండి షమీనా, కోటగిరి సంతోష్, ఎండి మై పాషా, జన్నపరెడ్డి సోమిరెడ్డి, గుద్దేటి సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బాధ్యతలతోనే పీహెచ్‌డీ సాధించిన దీపా బానోత్

## ఇద్దరు పిల్లల తల్లిగా పరిశోధన పూర్తి

## ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై డాక్టరేట్




**ఉప్పల్, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
కాప్రా--ఈసీఐఎల్‌కు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధక విద్యార్థిని డా. దీపా బానోత్ పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పరిశోధన పూర్తి చేయడం విశేషం. "తెలంగాణలో ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఉద్యోగుల సంతృప్తి మెరుగుదలకు పలు సూచనలు ప్రతిపాదించారు. డా. వి. సమున్నత పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పెద్ద కుమారుడు ఎంబీబీఎస్, చిన్న కుమారుడు ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలో కుటుంబ బాధ్యతలతో పాటు పీహెచ్‌డీ సాధించడం ఆమె పట్టుదలకు నిదర్శనమని పలువురు అభినందించారు. తన విజయానికి సహకరించిన భర్త రవి తేజ, కుటుంబ సభ్యులు, పరిశోధన పర్యవేక్షకురాలు డా. వి. సమున్నతకు దీపా బానోత్ కృతజ్ఞతలు తెలిపారు.

# వంట చేస్తుండగా మంటలు

## 80 ఏళ్ల వృద్ధురాలికి తీవ్ర గాయాలు

## ఈఎంటి కరుణాకర్, పైలట్ అమర్ అత్యవసర వైద్యం

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 10(మీడియా టుడే న్యూస్ )**



వసంతపూర్ గ్రామానికి చెందిన బలబద్ర కలమ్మ (80) వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఆమె ముఖం, ఛాతీ, కాళ్లకు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, స్పందించిన 108 సిబ్బంది ఈఎంటి కరుణాకర్, పైలట్ అమర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన కలమ్మకు అంబులెన్స్‌లో అత్యవసర ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సమీపంలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

## పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోగురువారం తెలంగాణ వీర యోధురాలుచాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని నేలకొండపల్లిలోఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీపా లేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్న రవికుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పోరాడిన వీరనారి అని, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాగర్తి సుధాకర్. నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు కోటి హనుమంతరావు. మన్నె కృష్ణారావు. అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో అరదైన ఆపరేషన్ విజవంతం

## సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్



**గజ్వేల్ సెప్టెంబర్ 10మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లాగజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదకు పునర్జన్మ అందించి,తమ ప్రతిభను చాటుకున్నారు. దీర్ఘకాలిక కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ కు ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్స చేసి ఉపశమనం కల్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన జి. యాదమ్మ 46 గత రెండేళ్లుగా తీవ్రమైన రక్తస్రావం, కడుపుబ్బరం తీవ్రమైన కడుపునొప్పి తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో భారీ ఖర్చుతో కూడుకున్న చికిత్స చేయించుకోలేని ఆర్థిక స్థితిలో ఆమె గజ్వేల్ ఆసుపత్రిని ఆశ్రయించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ తక్షణమే స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రోగికి అవసరమైన వైద్య పరీక్షలు ముందస్తుగా రక్తమార్పిడి ఎమర్జెన్సీ మందులు సమకూర్చి ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేశారు. సర్జన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ మహిపాల్ సహకారంతో ఈ సంక్లిష్ట శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. పేషెంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నిరుపేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా అందుబాటులో ఉన్నాయని నిరూపించడంలో గజ్వేల్ ఆసుపత్రి ముందుంటోందని సూపరింటెండెంట్ రాజశేఖర్ అన్నారు. క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులు ఇతర సిబ్బందిని ఆసుపత్రి పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా జిల్లా కేంద్ర ఆస్పత్రి గజ్వేల్ నందు జరుగుతున్నాయని ఇటువంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ డాక్టర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. రోగి బంధువులు డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఆర్.ఎం.వోస్. డాక్టర్ రాము,డాక్టర్ శ్రీధర్, జనరల్ సర్జరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్, అనస్థీషియా డాక్టర్ మైపాల్, హెడ్ నర్స్ రాంబాయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ యాదమ్మ ,ఓ.టి టెక్నీషియన్ రాజు,వెంకట్ ,పేషంట్ కేర్ సిబ్బంది రాజు,సంతోష, ఆరోగ్యశ్రీ సిబ్బంది సురేందర్ సంతోష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో రవాణాశాఖ వద్ద ఆన్‌లైన్ సేవలు బంద్

## వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 10)**
జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయం పరిసరాల్లో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ జిరాక్స్ సెంటర్ల సేవలు నిలిచిపోవడంతో రవాణాశాఖకు వచ్చే వాహనదారులు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ ఇతర ఆన్‌లైన్ సేవలకు సంబంధించి ప్రజలు ఈ కేంద్రాలపై ఆధారపడుతున్న నేపథ్యంలో సేవలు నిలిచిపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు వాహనదారులు వాపోయారు ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకుల ఆరోపణల ప్రకారం రవాణాశాఖ అధికారులు సిబ్బంది తమపై తరచూ ఒత్తిడి చేసి వేధింపులకు పాల్పడుతున్నారని చిన్నచిన్న కారణాలను చూపుతూ కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొంటున్నారు ఇటీవల ఓ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడిని ఓ హోంగార్డు బెదిరించడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు మాపై దౌర్జన్యం చేసి మళ్లీ మాపైనే కేసులు పెడుతున్నారు అంటూ ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రవాణాశాఖ కార్యాలయానికి వచ్చే వినియోగదారుల నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు అధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తూ తరచూ ఏదో ఒక కారణంతో తమపై కేసులు పెడుతున్నారని నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. సమస్యను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు

**రవాణాశాఖ ఆదాయానికీ నష్టం?**
ఆన్‌లైన్ సర్వీస్ జిరాక్స్ కేంద్రాలు మూసివేయడంతో ప్రజలకు ఇబ్బందులు కలగడమే కాకుండా రవాణాశాఖకు సంబంధించిన పలు సేవల




నిర్వహణలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు అంటున్నారు సేవలు అందుబాటులో లేకపోవడంతో రవాణాశాఖకు వచ్చే ఆదాయంపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రవాణాశాఖ అధికారులు ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకుల మధ్య నెలకొన్న వివాదాన్ని వెంటనే పరిష్కరించి ప్రజలకు సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# కొమ్మాల ఆర్చి వద్ద ఆర్టీసీ బస్సులు నిలపాలి

## భక్తులు, గ్రామీణుల రవాణా సౌకర్యాల కోసం సూర్య తండ సర్పంచ్ విజ్ఞప్తి

**నర్సంపేట పట్టణం సెప్టెంబర్ 10,మీడియా టుడే**



వరంగల్ జిల్లా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, పరిసర గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులను పరిష్కరించాలని గీసుకొండ మండలం సూర్య తండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర కోరారు. ఈ మేరకు నర్సంపేట టీజీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి రెండు వినతిపత్రాలు అందజేశారు. వరంగల్--నర్సంపేట ప్రధాన రహదారిపై నడిచే ఎక్స్‌ప్రెస్, డీలక్స్ తదితర ఆర్టీసీ బస్సులను కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆర్చి వద్ద నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఒక వినతిపత్రంలో కోరారు. దేవస్థానానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, బస్సులు ఆర్చి వద్ద నిలపడం వల్ల వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే సూర్య తండ--కొమ్మాల పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని మరో వినతిపత్రంలో కోరారు. ఉదయం 8 గంటలకు నర్సంపేట నుంచి సూర్య తండ, కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, కొమ్మాల గ్రామపంచాయతీ మీదుగా వరంగల్‌కు, సాయంత్రం 4 గంటలకు వరంగల్ నుంచి కొమ్మాల గ్రామపంచాయతీ, దేవస్థానం, సూర్య తండ మీదుగా నర్సంపేటకు బస్సు నడిపించాలని ప్రతిపాదించారు .ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రెండు వినతులపై సానుకూలంగా స్పందించి, త్వరితగతిన రవాణా సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్‌ను సర్పంచ్ బానోతు రాఘవేంద్ర కోరారు.

# ములుగులో జిల్లా రైస్ మిల్లర్ల మహాధర్నా

## నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ - కస్టమ్ మిల్లింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## రైస్ మిల్లులపై ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో వేధింపులు వెంటనే ఆపాలి

## రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు న్యూస్ : సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
ములుగు జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద రైస్ మిల్లర్లు మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లు హాజరై నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేశారు. అంతకుముందు ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడారు. ప్రభుత్వం రైస్ మిల్లర్ల పట్ల అవలంబిస్తున్న తీరుకు నిరసనగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేమందరం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. గత యాసంగి, వానాకాలం సీజన్లలో ప్రభుత్వం తరపున మేము లక్షల క్వింటాళ్ల వడ్లను కస్టమ్ మిల్లింగ్ చేసి, ప్రభుత్వానికి బియ్యం అందించామని తెలిపారు. అయితే ఆ బియ్యానికి సంబంధించిన సీఎంఆర్ బకాయిలు, కస్టమ్ మిల్లింగ్ చార్జీలు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లర్లందరం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుండి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నామని,మిల్లులు సైతం నడపలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా పెండింగ్ బిల్లులను పూర్తిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న కస్టమ్ మిల్లింగ్ చార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని,కరెంటు చార్జీలు, కూలీల ఖర్చులు, హమాలీ ఖర్చులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. కాబట్టి మిల్లింగ్ చార్జీలను పెంచాలని ఆయన కోరారు. కొన్ని చోట్ల అధికారులు లేనిపోని



నిబంధనలు పెట్టి మిల్లర్లను వేధిస్తున్నారని,అట్టి వేధింపులను వెంటనే ఆపాలని అన్నారు. మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రైస్ మిల్లర్లమంతా నిరవధిక సమ్మె కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తమ తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి సహోదరు రెడ్డి కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి మరియు జిల్లాలోని మిల్లర్లు పాల్గొన్నారు.

# తానూర్ మండలంలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు

తానూర్ మండల వ్యాప్తంగా పొలాల అమావాస్య వేడుకలను గురువారం రైతులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రమైన తానూర్‌తో పాటు కోలూర్, మొగిలి, వడ్గావ్, జవులా (కే), తోండాల, జవులా (బి), నందిగాం, సింగన్గావ్, ఎల్వి, భోసి,బోల్సా, బెంబర్ తదితర గ్రామాల్లో ఈ పండుగ వాతావరణం సంతరించుకుంది,?వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే బసవన్నలను (ఎడ్లను) రైతులు రంగులు, అలంకరణ వస్తువులతో అందంగా ముస్తాబు చేశారు,ఆయా గ్రామాల్లోని శ్రీ మహాలక్ష్మి, పోచమ్మ, హనుమాన్



ఆలయాల వద్దకు ఎడ్లను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రదక్షిణలు చేయించారు,అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు,?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఆలయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల కోసం ఎక్స్ప్రెస్,డీలక్స్ బస్సులు ఆపాలి

**గ్రామాల కోసం సర్వీస్ బస్సులు నడపాలి**

**నర్సంపేట డిపో మేనేజర్‌కు సర్పంచ్ బానోతు రాఘువేంద్ర వినతి**



నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 10 మండలం లోని శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, సూర్య తండ--కొమ్మాల పరిసర గ్రామాల ప్రజల రవాణా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సూర్య తండ సర్పంచ్ బానోతు రాఘువేంద్ర నర్సంపేట టీజీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి రెండు వినతి పత్రాలు అందజేశారు.వరంగల్--నర్సంపేట ప్రధాన రహదారిపై నడిచే ఎక్స్‌ప్రెస్, డీలక్స్ తదితర బస్సులను కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆర్చి వద్ద నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో దేవస్థానానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.అదేవిధంగా సూర్య తండ--కొమ్మాల పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, భక్తుల సౌకర్యార్థం నర్సంపేట--సూర్య తండ--కొమ్మాల--వరంగల్ మధ్య ఉదయం, సాయంత్రం బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వినతులపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన బస్సు సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ బానోతు రాఘువేంద్ర డిపో మేనేజర్‌ను కోరారు.

## ఖమ్మంజిల్లాసాంస్కృతికసారధి కళాకారుల సంఘంఅధ్యక్షుడిగా పాగి వెంకన్న ఎంపిక

నేలకొండపల్లి సెప్టెంబర్ 10 మీడియా టుడే ప్రతినిధి




ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారధి కళాకారుల సంఘం అధ్యక్షుడిగా ప్రముఖ కళాకారుడు.సింగర్ పాగి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆగి ఎన్నిక పట్ల ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుంతేటి వీరభద్రం. సీనియర్ జర్నలిస్ట్ బైరం ప్రసాదరావు. నేలకొండపల్లి మండల మాల మహానాడు నాయకులు. బట్ట పోతుల ప్రకాశం. బైరం సుందరావు. దాసరి రామచంద్ర రావు. మాల మహానాడు జిల్లా నాయకులు ఫిరంగి వెంకటేశ్వర్లు. సల్లూరి దేవ సహాయం. తదితరులు హర్షం ప్రకటించారు.

## ఎండు గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితుల అరెస్టు


పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 10 : పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామ శివారులో ఎన్ హెచ్ -65 రోడ్డు ప్రక్కన రాయల్ ఓక్ పర్నిచర్ షాపు ముందు, మంగళవారం నాడు సాయంత్రం సుమారు 8:00 గంటల సమయంలో, పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో 2.800 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుంది. విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్ ఐ పి. విద్యాచరణ్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ఎన్ డి పి ఎస్ చట్టం కింద నిర్వహించిన తనిఖీలో, టీ ఎస్ 12 ఈ జె 4244 నంబర్ బుల్లెట్ మోటార్ సైకిల్‌పై కంది మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కొరుపూడి తిరుపతి (33), గొల్లగూడెం గ్రామానికి చెందిన చిన్న సైబు మల్లేశం (32) ఇద్దరు ఎండు గంజాయి తీసుకొని వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు గణపతి తన బావమర్ది వరుణ్ ఒడిషా రాష్ట్రం నుండి తక్కువ ధరకు తెచ్చిన ఎండు గంజాయిని అధిక ధరకు అమ్మి డబ్బు సంపాదించాలని పథకం వేసుకున్నట్లు విచారణలో తేలింది. ఈ క్రమంలో తన స్నేహితుడు మల్లేశంతో కలిసి గంజాయిని మహేశ్వరం కాలేజీ రోడ్డు ప్రాంతంలో అమ్మడానికి వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం 1985 కింద కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.000

## లారీ మల్లేది ఎలా అసలే ఇరుకు దారి

**ఒకపక్కన బెల్ట్ షాపు మరో పక్కన కోళ్ల గుళ్ళు**

**బెల్ట్ షాపు ముందు టూ వీలర్స్ - చర్యలు తీసుకొని అధికారులు**

**ఇబ్బంది పడుతున్న రామాపురం ప్రజలు**



చిలుకూరు సెప్టెంబర్ 10 (మీడియా టుడే-:) చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో బుధవారం ఒక సంఘటన చోటు చేసుకుంది రామాపురం నుండి చిలుకూరు మండలానికి వెళ్లే రహదారి గ్రామపంచాయతీ మూలమలుపు కాడ పెద్ద లారీ మల్లటానికి చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి అదే మలుపులో ఒకపక్క బెల్ట్ షాపు మరోపక్క కోళ్ల గుళ్ళు ఉండటంవల్ల లారీ మల్లటానికి ఇబ్బంది అయినది స్థానికులు అంటున్నారు ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడకుంటా పలుమార్లు గ్రామ సభల్లో చర్చించిన సమస్య కొలిక్కి రాలేదు ఆశావాదులు తెలిపిన ప్రకారం సమస్య కొలిక్కి రాకపోవడం ఆ బెల్ట్ షాపు ఒక రాజకీయ నాయకుడిది, అని అనుకుంటున్నారు, ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి చర్య తీసుకుని కోలగుళ్ళు తొలగించాలని బెల్ట్ షాపు ముందు రోడ్డు మీద టూ వీలర్స్ పెడితే చర్యలు తీసుకోవాలని ప్రజా రావానికి ఇబ్బంది కలగకుండా రోడ్డు విరుపక్కల వ్యవస్థను క్లీన్ చేయించాలని గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు

## సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభం

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 10.



సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఈరోజు ప్రారంభించారు.ఈ మదర్ ఫీడింగ్ రూమ్‌ను సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మరియు జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రయాణించే తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లిపాలు అందించేందుకు మదర్ ఫీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు, మహిళలు మరియు శిశువుల సంక్షేమానికి ఇటువంటి సౌకర్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మేనేజర్ సుధాకర్ రావు, జిల్లా చంద్రకళ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త గద్దం పల్లవి, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, అంగన్వాడీ సూపర్వైజర్లు,నా లింగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో పదవులు రాని వారు నిరాశ చెందొద్దు

**పదవులు వచ్చినా రాకున్నా నేను అందరినీ గుర్తిస్తా**

**జగ్గారెడ్డి -త్వరలోనే మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తతో వన్ టు వన్ మాట్లాడతా**

**సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు, 2 మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కమిటీల**

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 10. సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీకి పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీలో పదవులు రాని వారు ఎలాంటి నిరాశకు గురికావద్దని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి కార్యకర్తను తాను గుర్తిస్తానని జగ్గారెడ్డి అన్నారు. అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.అదేవిధంగా రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి ప్రతి రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో



వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు.ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కూడా పిలిచి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



వరంగల్/ నర్సంపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే): హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరావు శ్రీధర్,రాష్ట్ర నాయకులు బరిగల కుమార్ లు అన్నారు. నర్సంపేట మండలం బాంజీపేట ఏఎంసి గోదాం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూఅసంఘటితరంగ హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి కార్మికుడిని నమోదు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలి కార్మికుడికి నెలకు రూ10,000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి హమాలి కార్మికుడికి ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రూపు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తారీఖున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తుందని, ఈ సదస్సును జయప్రదం చేయాల్సిన అవసరం హమాలి కార్మికులకు ఉందన్నారు. ప్రపంచ మానవాళి మనుగడకు రైతు ఎంత అవసరమో ఉత్పత్తి అయిన సరుకులను ప్రజలకు చేరవేసే హమాలీ కార్మికులు కూడా అంతే అవసరమని, రైతులు పండించిన పంటలు పరిశ్రమలో తయారైన వస్తువులు మార్కెట్లలో జరిగే వ్యాపారం అన్ని హమాలి కార్మికుల శ్రమ మీదే ఆధారపడి ఉన్నాయి అయితే నిత్యం బరువులు మోస్తూ శారీరక శ్రమతో జీవనం సాగిస్తున్న హమాలీ కార్మికులకు నేడు కనీస హక్కులు కూడా దక్కడం లేదని సామాజిక భద్రత ఉద్యోగ భద్రత పెన్షన్ వైద్య సదుపాయాలు ప్రమాద బీమా వంటి ప్రాథమిక రక్షణ కూడా అందడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పరిరక్షించాల్సింది పోయి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు అమలు చేసి దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అసంఘటిత రంగ కార్మికులను మరింత అరక్షిత పరిస్థితులకి నెట్టివేస్తున్నాయి వ్యవసాయ మార్కెట్లు గోదాములు రైస్ మిల్లులు సిమెంటు ఎరువుల గోదాములు పరిశ్రమలు ప్రైవేటు కంపెనీలలో పని చేసే వేలాది హమాలి కార్మికులు ఇప్పటికీ చట్టబద్ధమైన రక్షణ లేకుండా చేస్తున్నారు. రైతాంగ ఉత్పత్తులు సీజన్ వచ్చినప్పుడు స్థానిక కార్మికులకు పని కల్పించకుండా వలస కార్మికులను తీసుకువచ్చి స్థానిక కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నాయి కాంట్రాక్టు ఏజెన్సీల పేరుతో కార్మికుల శ్రమను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితులను మార్చాలంటే హమాలీ కార్మికులు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం నేడు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

**అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది**

**సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన మార్గం**

**నేటి తరానికి ఆదర్శం: -అదనపు కలెక్టర్ పాండు**

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 10. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఆమె సేవలు, త్యాగాలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమీపంలోని ఆమె విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజికంగా, ఆర్థికంగా అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో ఎన్నో ఇబ్బందులు, ఒత్తిళ్లు ఎదురైనా వెనకడుగు వేయకుండా అన్యాయాన్ని ఎదిరించిన ధైర్యశాలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రజల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఒక గొప్ప పాఠమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత చాకలి ఐలమ్మ జీవితం, పోరాట స్ఫూర్తిని తెలుసుకొని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు.సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, న్యాయం కోసం ఐలమ్మ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పాండు పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు,



ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాలు కలిసి పనిచేయాలని అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకురాలు మాత్రమే కాదని, అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడిన పోరాట యోధురాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## శుద్ధికరణ పేరుతో దళితులను అవమానించిన వారి పైన SC, ST కేసులు నమోదు చేయాలి



కొండపాక సెప్టెంబర్ 10 మీడియా టుడే తెలంగాణ రాష్ట్ర శాసన సభ్యులు మానకొండూరు మీరా మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వా సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అదేశాల ప్రకారం, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ వా సెల్ సిద్దిపేట జిల్లాఅధ్యక్షులు తప్పెట శంకర్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ ని బీఆర్ఎస్ పార్టీ మీడియా తాత మధు, ఒక దళిత స్పీకర్ ని అవమానంగా దుషించడం జరిగింది, దీనికి నిరసనగా కెసిఆర్ ఫామ్ హౌస్ ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ముట్టడించగా దీనికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ కి దళితులు వస్తే ఆ రోడ్డు మైలపడాయి అని వాళ్ళు పసుపు నీళ్లతో కెసిఆర్ ఫామ్ హౌస్ రోడ్లను శుద్ధి చేయడం జరిగింది, దళితులను అవమానిచ్చిన ఈ శుద్ధి కార్యక్రమం లో పాల్గొన వారి పైన వా, వా కేసులు నమోదు చేయాలనీ కొండపాక మండలం ఎస్సీ సెల్ చైర్మన్ చిన్ననర్సు కర్ణాకర్ అధ్యర్యంలో ఈ రోజు కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ ఏదో ఒక రూపంలో దళితుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయ్, దళితుల పైన దాడి చేస్తే ఇకనుండి ఊరుకునేది లేదు అని అన్నారు, ఈ కార్యక్రమం లో ఎస్సీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, దప్పు రాజు మాదిగ, పల్లె సంపత్ మాదిగ, పల్లె యాదగిరి మాదిగ, పల్లె వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ సవరణకు అండగా నిలవాలని విజ్ఞప్తి

**మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి**

గజ్వేల్ సెప్టెంబర్ 10 మీడియా టూ డే ఎస్సీ రోస్టర్ సవరణ విషయాన్ని శాసనమండలిలో లేవనెత్తినందుకు టీజీఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు మాల మహానాడు నేతలు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి



సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, దార సత్యం లు, రోస్టర్ రిపోర్ట్ ను అసెంబ్లీ కి వెళ్ళి అందజేశారు.రోస్టర్ సవరణ అయ్యే వరకు తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి,మాల సంక్షేమ సంఘం చైర్మన్ బత్తుల రాంప్రసాద్, రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య, బుట్టి సత్యనారాయణ, ఉపేందర్, కాల్వ నరేష్,లింగం కుమార్,ఉపేందర్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ లోపరహిత గ్రామంగా ఖానాపూర్‌ను తీర్చిదిద్దాలి

**గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ దాసరి రమేష్**



ఖానాపురం మండలం, సెప్టెంబర్ 10,మీడియా టుడే

వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రం లోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 9వ పోషణ మాసం వారోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ×జణూ నర్సంపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ.. ఖానాపూర్‌ను పోషకాహార లోపం లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు .జూకార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో ఏర్పాటు చేసిన పోషణ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోషకాహార విలువలు, సమతుల్య ఆహారం ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, అసిస్టెంట్ సీడీపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ, అంగన్వాడీ టీచర్లు మల్లికాంబ, నాగమణి, తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గమనిక: పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు

**మహబూబ్‌నగర్. సెప్టెంబర్10(మీడియా టుడే)**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మొదట వారి విగ్రహంకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం నవాబులు భూమిశిస్తూ కోసం పట్టిపీడిస్తున్న రజాకర్ ఆగడాలను తిప్పి కొట్టిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. భూమికోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం .పోరాడినటువంటి మహనీయురాలు అని వారు తెలిపారు. వారి ధైర్యం నేటి మహిళ మూర్తులకు ఎంతో ఆదర్శం. వారి అడుగుజాడల్లో అనుసరిస్తూ నేడు సమాజంలో జరుగుతున్నటువంటి అరాచకాలను ఎదుర్కొనే విధంగా ప్రతి ఒక్కరూ నడుము బిగించే ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ శ్రీనయ్య, సాయన్న, శేఖర్, శ్రీనివాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో గాడి తప్పుతున్న పాలన

**కమిషనర్‌ను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు కౌన్సిలర్ వినతి**



**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**

నర్సంపేట మున్సిపాలిటీలో పరిపాలన గాడి తప్పుతోందని, ప్రజలకు అందాల్సిన మున్సిపల్ సేవలు నిలిచిపోతున్నా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కమిషనర్ నుంచి సరైన స్పందన కనిపించడం లేదని 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ ఆరోపించారు. మున్సిపల్ పరిపాలనపై తగిన అనుభవం, అవగాహన కలిగిన అధికారిని నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ నెల రోజులుగా మున్సిపాలిటీ డిజిటల్ కీ హోల్డ్‌లో ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో కమిషనర్ తీసుకున్న చర్యలేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిజిటల్ కీ సమస్య కారణంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నంబర్లు, ఆస్తుల మ్యుటేషన్లు, ట్రేడ్ లైసెన్సులు తదితర ప్రజా సేవలు ప్రభావితమవుతున్నాయని తెలిపారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు సేవలు అందించడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. నెల రోజులుగా డిజిటల్ కీ సమస్య కొనసాగుతున్నా పరిష్కారం ఎందుకు కాలేదని, పెండింగ్ దరఖాస్తులపై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకున్నారని అని ప్రశ్నించారు. డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న ప్రస్తుత కమిషనర్‌కు సంబంధించిన నియామక ఉత్తర్వులు, డిప్యూటేషన్ గడువు, కొనసాగింపు ఉత్తర్వులు, మున్సిపల్ పరిపాలనపై ఉన్న అనుభవం, కౌన్సిల్ విధివిధానాలపై అవగాహన తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించాలని శ్రీధర్ కోరారు. మున్సిపాలిటీ అంటే కేవలం కార్యాలయ నిర్వహణ కాదు.. ప్రజలకు నిరంతరాయంగా పౌర సేవలు అందించడం కమిషనర్ ప్రధాన బాధ్యత అని, ఆ బాధ్యతలో ఎక్కడైనా వైఫల్యం ఉంటే దానిపై జిల్లా యంత్రాంగం జవాబుదారీతనాన్ని నిర్ధారించాలని అన్నారు. జిల్లాలోని ప్రధానమైన పట్టణమైన నర్సంపేటలో పరిపాలనా అనుభవం కలిగిన అధికారిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కమిషనర్ పనితీరును సమీక్షించి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే డిజిటల్ కీ సమస్యను తక్షణమే పరిష్కరించి, నెల రోజులుగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సేవలను ప్రత్యేక చర్యల ద్వారా వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ పరిపాలనా వైఫల్యాల భారాన్ని ప్రజలు మోయాల్సిన పరిస్థితి రాకూడదని, ప్రజా సేవలు నిలిచిపోవడానికి ఎవరి నిర్లక్ష్యం కారణమైనా బాధ్యత వహించాల్సిందేన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిపాలనను గాడిలో పెట్టే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని హన్మకొండ శ్రీధర్ తెలిపారు.

# మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు మంచి విద్యను కూడాఅందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని అందులో ఇంటర్మీడియట్ మరియు పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా అనే విషయాలను కూడా పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేదీలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా తెలుసుకొని, గురువారం రోజు అందించనున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో చదివే విద్యార్థిని ఈశ్వ జాతీయ స్థాయి సైయిలింగ్ క్రీడల్లో పాల్గొన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడారు. సైయిలింగ్ క్రీడను ఎంచుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో సైయిలింగ్‌లో పాల్గొనాలనే తన ఆకాంక్షను విద్యార్థిని కలెక్టర్‌కు తెలిపారు. ఇందుకు అవసరమైన సహాయం, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ మాధవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన ఆలయానికి సమయ సూచిక విరాళం

**- సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండా బాలకృష్ణ గౌడ్ ఉదారత**

**మర్కుక్, సెప్టెంబర్ 10, మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి పాములపర్తి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండా బాలకృష్ణ గౌడ్ తమ వంతు సహాయంగా సమయ సూచికను బహుమతిగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ఈ గడియారాన్ని ఆలయానికి సమర్పించారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో భక్తిభావం, ఆధ్యాత్మికత పెంపొందేలా నూతనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలు గ్రామంలో శాంతిని, సమైక్యతను పెంచుతాయని, భగవంతుని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ సేవా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలకు, యువతకు,



కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పొన్నోజి కృష్ణ, శేఖర్ బాల చారి, బోయిని స్వామి, చెన్ రాజ్ కృష్ణ, పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 10 )**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యం, పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టా వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు బిక్షపతి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రసమల యాకయ్య, మండల కార్యదర్శి సుర గంగయ్య, టౌన్ కార్యదర్శి సుర శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రసమల రాములు, మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్, రాజేష్, తంగళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మామిడాల భిక్షపతి, కార్యవర్గ సభ్యుడిగా బేజాడి కుమార్ ఎన్నిక





**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు10:** మంచిర్యాల పట్టణంలో సెప్టెంబరు8,9న జరిగిన అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభల్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మామిడాల భిక్షపతి రాష్ట్ర అధ్యక్షుడిగా, బేజాడి కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 31మందితో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని, విజయవంతంగా మహాసభలను ముగించుకున్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మామిడాల భిక్షపతి గత 45 ఏళ్లుగా ప్రజా ఉద్యమాలు, రైతాంగ ఉద్యమాల్లో చురుకుగా పనిచేస్తున్నారు. రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాల్లో భాగస్వామ్యమై, రైతాంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలకంగా పనిచేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన రెండోసారి ఎన్నిక కావడం విశేషం. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన బేజాడి కుమార్ విద్యార్థి, యువజన పోరాటాల నుంచి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. విద్యార్థి, యువజన సమస్యలపై పోరాడుతూ, అనంతరం రైతాంగ, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కుమార్ ఎన్నికయ్యారు. మామిడాల భిక్షపతి, బేజాడి కుమార్‌ల ఎన్నిక పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగ, ప్రజా ఉద్యమ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ విప్లవాభినందనలు తెలిపారు. రైతులు, కూలీల సమస్యలపై మరింత విస్తృతమైన పోరాటాలను నిర్మించి, ఎఐకెఎంఎస్ ను బలోపేతం చేయాలని వారు ఆకాంక్షించారు.

# దళితులపై వివక్షను సహించేది లేదు

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇసకంటి బాబు**




**మర్కుక్, సెప్టెంబర్ 10, మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో దళితులు, కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇసకంటి బాబు, కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, కిషోర్, మాట్లాడుతూ ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల సమయంలో దళితవాడకు వచ్చిన బీఆర్ఎస్ నేతలకు మలినం గురించి తెలియదా అని ప్రశ్నించారు. పసుపు నీళ్లతో శుద్ధి చేసిన వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు, ఓట్ల కోసం దళితులు అవసరమైనప్పుడు వారి వద్దకు వచ్చి, అదే దళితులు నేలపై నడిచిన తర్వాత పసుపు నీళ్లు చల్లడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని నిలదీశారు. దళితులు ఏకమైతే బీఆర్ఎస్ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. ఎర్రవల్లి పొలిమేరను తాకనివ్వలేదని గొప్పలు చెప్పుకునే నేతలు, ఇప్పుడు పొలిమేరలను పసుపు నీటితో ఎందుకు శుద్ధి చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రోడ్లను పసుపు నీటితో శుద్ధి చేయడం కాదని, ముందుగా మనసులు, మనస్తత్వాలను శుద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. దళితుల పట్ల వివక్ష చూపుతూ పసుపు నీళ్లు చల్లిన బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వారు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల అధ్యక్షులు గుర్రాల నర్సింలు, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ గుప్తా, మోర్సు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు మంద నాగిరెడ్డి,పత్తి నర్సింలు యాదవ్, ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ నాయకులు, శ్రీను, బాబు, జైపాల్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




**కోదాడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)-:**
స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఐన ఆఫికల్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు.ఆఫికల్ సాఫ్ట్ సొల్యూషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మానవ వనరుల నిర్వహణ అధికారి సందీప్ మరియు రిక్రూట్మెంట్ జి. కవిత ఎంఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థి నులు 42 మంది విద్యార్థి నులు ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన వారికి విద్యార్థి నులకు వార్షిక వేతనం 5,00,000/- రూపాయలు ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు కే. సందీప్ మరియు రిక్రూట్మెంట్ హెడ్ జి. కవిత తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, టీపీవో పుష్ప లత, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో సురక్షిత ప్రసవం

**ఆత్మకూర్ (ఎస్) పి హెచ్ సిలో మగబిడ్డకు జన్మనిచ్చిన భాగ్యలక్ష్మి.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది విజయవంతంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. ఆత్మకూర్ (ఎస్) గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (29) రెండో కాన్పు నిమిత్తం గురువారం పురిటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు.డ్యూటీ వైద్యాధికారిణి డాక్టర్ రమ్య తన వైద్య సిబ్బందితో కలిసి సకాలంలో స్పందించి ఎలాంటి శస్త్రచికిత్స అవసరం లేకుండా సాధారణ ప్రసవం చేశారు. భాగ్యలక్ష్మి ఆరోగ్యకరమైన మగబిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ రమ్య తెలిపారు.గర్భిణికి సకాలంలో వైద్యసేవలు అందించి సురక్షిత ప్రసవం చేసిన డాక్టర్ రమ్యతో పాటు వైద్య సిబ్బందిని కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వైద్యసేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు.ఈ ప్రసవంలో నర్సింగ్ అధికారి మానస, ప్రసూతి విభాగ సహాయక నర్సు మహబూబా, ఆత్మకూర్ సహాయక నర్సు అన్నపూర్ణ, ఆశా కార్యకర్త మాధవి, సామాజిక ఆరోగ్య అధికారి యాదగిరి, ఆరోగ్య సహాయకుడు కొండా శ్రీను పాల్గొన్నారు.గర్భిణులకు ఆప్యాయంగా, మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ రమ్యతో పాటు ఆసుపత్రి సిబ్బందిని ప్రజలు, రోగుల బంధువులు అభినందించారు.

## ఆయిల్ పామ్ రైతులకు అండగా ప్రభుత్వం

**జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య**



**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం, అవసరమైన వసతులు, రాయితీలు అందిస్తుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య తెలిపారు.గురువారం కలెక్టరేట్లో ఆయిల్ పామ్ రైతు సంఘం ప్రతినిధులు, ఆయిల్ఫెడ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, బిందు సేద్య పరికరాల సంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇటీవల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సంఘంగా ఏర్పడి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వారి అభ్యర్థన మేరకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు, డిమాండ్లను జిల్లా ఉద్యాన అధికారికి వివరించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాగయ్య హామీ ఇచ్చారు.ముఖ్యంగా ఎఫ్ఎఫ్బీ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్కు సంబంధించిన సిబ్బంది కొరతను త్వరలో పరిష్కరించి, రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సలహాలు అందేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఉద్యాన శాఖ ద్వారా అందుతున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతు సంఘం నాయకులు తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్, ఉద్యాన అధికారులు కట్ట స్వాతి, పి.అనిత, ఎల్.ప్రదీప్తి, వి.ప్రమిత, ఆయిల్ఫెడ్ జిల్లా మేనేజర్ అలీమ్, ఎం.ఐ. ఇంజనీర్ నరేష్, అకౌంటెంట్ పులి మురళి, ఆయిల్ పామ్ రైతు సంఘం నాయకులు మన్నెం సదాశివారెడ్డి, బ్రహ్మారెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మల్లెల నాగిరెడ్డి, మహానందరెడ్డి, బాబురావు, వెంకటేశ్వర్రెడ్డితో పాటు ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ఫెడ్ క్షేత్రస్థాయి అధికారులు, బిందు సేద్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత: అంబటి శ్రీనివాస్**



**నర్సంపేట పట్టణం సెప్టెంబర్ 10,మీడియా టుడే.**
చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహమ్మద్ మెహబూబ్ అలీ, సొల్తి సాయికుమార్, మహమ్మద్ సందాని, సాంబరాతి మల్లేశం, భగత్, మహమ్మద్ అబూబకర్, రాజు, అంకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ కలెక్టర్ దివాకర టీఎస్**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం మండల పరిధిలోని తాటిగూడెం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ- సర్వే ప్రక్రియను గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా భూముల విస్తీర్ణంలో తేడాలు, రికార్డుల్లోని లోపాలు, హద్దుల వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అన్నారు.పంట పొలాల్లో నడుచుకుంటూ వెళ్లిన కలెక్టర్ రైతుల సమక్షంలో అధికారులు నిర్వహిస్తున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి సర్వే తీరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజ నాలను వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక యంత్రాల సహాయంతో చేపడుతున్న భూ రీ-సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్తో కూడిన భూధార్ కార్డు అందుతుందని తెలిపారు. గతంలో కొంతమంది రైతులకు పట్టాదారు పాస్బుక్లు లేకపోవడం, ఆన్లైన్లో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి తేడాలు ఉండడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. కొందరి భూమి తక్కువగా, మరికొందరి భూమి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా ఇలాంటి లోపాలను గుర్తించి సరిచేస్తామని స్పష్టం చేశారు.రీ-సర్వేకు సంబంధించి రైతులకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. రైతుల సమక్షంలోనే భూములను కొలుస్తామని, రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపించడంతో పాటు పక్క భూముల రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వెల్లడించారు. సర్వేకు నోటీసులు అందుకున్న రైతులు, వారి కుటుంబంలోని భూ హక్కుదారులు, పట్టాదారు పాస్బుక్లో పేర్లు ఉన్నవారు తప్పనిసరిగా హాజరై పూర్తి వివరాలు అందించి అధికారులకు సహకరించాలని కోరారు.సర్వే పూర్తయిన వెంటనే భూమి విస్తీర్ణ వివరాలను రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసిన తర్వాతే తుది వివరాలను నిర్ధారిస్తామని, అవసరమైతే రైతుల సమ్మతితో భూమి విస్తీర్ణానికి సంబంధించిన సంతకాలు కూడా తీసుకుంటామని చెప్పారు. మొత్తం రీ-సర్వే ప్రక్రియ భూ హక్కుదారుల సమక్షంలోనే పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు.రీ-సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, గ్రామ పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని తెలిపారు. అభ్యంతరాలకు నిర్దిష్ట గడువు కల్పించి, వాటిని స్వీకరించి పరిష్కరించిన అనంతరం తుది భూ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయితే భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భూమిపై మరింత భద్రత కలుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. సునీతా ఎలిజబెత్, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఆర్ ఐ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్, జీపీవో లు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రవి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, గౌర్రాజు రాములు, మద్దాల ప్రభాకర్, కూడెల్లి నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**గతేడాదితో పోలిస్తే రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి రెట్టింపు స్థాయిలో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ బి. హరి సింగ్తో కలిసి సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్నందున పరిస్థితులకు అనుగుణంగా నిమజ్జన ప్రాంతాలను ఎంపిక చేయాలని తెలిపారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు, పోలీసులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వ యంతో పనిచే యాలని కోరారు.

రూట్మ్యాప్, ట్రాఫిక్పై ముందస్తు ప్రచారం : నిమజ్జన రూట్మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్ వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిమజ్జన పాయింట్లను ఖరారు చేయాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన ప్లాట్ఫారాలు, బ్యారికేడ్లు, క్రేన్లు, లైటింగ్, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు.నిమజ్జన రూట్లలో రహదారి మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని, అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపునకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఎత్తైన విగ్రహాల తరలింపుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

**విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు :**
గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మండపాల్లో షార్ట్సర్క్యూట్కు అవకాశం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.వైద్య, పారిశుధ్య ఏర్పాట్లుప్రతి నిమజ్జన పాయింట్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సామగ్రిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుధ్య సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించి నిరంతరం పరిశుభ్రతను పర్యవేక్షించాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంచాలని, వారితో ముందుగానే సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రతి గణేష్ మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల అధికారుల సంప్రదింపు వివరాలతో కూడిన పోస్టర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వకూడదని, మద్యం నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బుల్లెట్ రైలు కోసం భారీ ప్రభాత ర్యాలీ

**సూర్యాపేట సెప్టెంబర్ 10(మీడియా టుడే)**
శంషాబాద్--చెన్నై బుల్లెట్ రైలు సూర్యాపేట మీదుగా వెళ్లేలా అలైన్మెంట్ ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట పట్టణంలోని వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్యా, వైద్య, వృత్తి సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయి. బుల్లెట్ రైలు సాధన పోరాటంలో భాగంగా గురువారం ఉదయం పట్టణంలో భారీ ప్రభాత బేరీ నిర్వహించారు.సద్దలచెరువు బతుకమ్మ ఘాట్ వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరం నుంచి ప్రారంభమైన ర్యాలీ శంకర్ విలాస్, ఎంజీ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. సుమారు 500 మంది వివిధ సంఘాల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద మానవహారం నిర్వహించి బుల్లెట్ రైలు సాధనకు తమ మద్దతును ప్రకటించారు.శంషాబాద్ నుంచి చెన్నైకి వెళ్లే బుల్లెట్ రైలును జాతీయ రహదారి-65 మీదుగా సూర్యాపేట, కోదాడ, నందిగామ, అమరావతి మీదుగా చెన్నైకి వెళ్లే విధంగా గతంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ ప్రకారమే ఖరారు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనివల్ల సూర్యాపేట ప్రజల దశాబ్దాల రైలు కల నెరవేరుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే 52 రోజులుగా కొనసాగుతున్న బుల్లెట్ రైలు సాధన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు, సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బుల్లెట్ రైలు సాధించే వరకు దశలవారీగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే పట్టణ బంద్కు సైతం వెనుకాడబోమని సంఘాల ప్రతినిధులు తెలిపారు.సూర్యాపేటలో ప్రారంభమైన ఉద్యమాన్ని దేశ రాజధాని వరకు తీసుకెళ్లేలా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాల నాయకులతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు, వైద్యులు, వివిధ వృత్తి సంఘాల నాయకులు, బుల్లెట్ రైలు సాధన ఉద్యమ నేతలు పాల్గొన్నారు.



మీడియా టుడే
శుక్రవారం, సెప్టెంబర్11, 2026

## AIPC చైర్‌పర్సన్‌గా మధుయాష్కిగౌడ్ నియామకం.. సామిడి గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 10 న్యూస్**



ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్‌పర్సన్‌గా నియమితులైన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్‌ను టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్‌ను శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐపీసీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం చైర్మన్ కాల్వ సుజాత, తెలంగాణ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ రవికాంత్, యువజన నాయకులు చరణ్ సామిడి, మట్ట సత్యనారాయణ, సార్ల రవి, మనోజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 10 న్యూస్**



మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ శోభన్ సార్ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శోభన్ సార్ గారికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పుట్టగాళ్ల జగన్ గారు, కె.ఆర్. శివకుమార్ గారు పాల్గొని శోభన్ సార్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## దళితుల జీవితాలతో రాజకీయాలు చేయొద్దు

**MRPS మర్కుక్ మండల ఇంచార్జి . మండి రమేష్ మాదిగ**
**మర్కుక్ సెప్టెంబర్ 10, మీడియా టుడే**



మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండల ఇన్చార్జ్ మల్లీ రమేష్ మాట్లాడుతూ దళితులు ఏ స్థాయిలో ఉన్న కుల వివక్షతో దాడులు చేస్తూనే ఉన్నారు దానికి నిదర్శనం సుప్రీమ్ కోర్టు చీఫ్ జెస్టిస్ గావాయి నుండి నిన్న తెలంగాణ అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కి జరిగిన అవమానం ఇందుకు దర్శనం .తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ జరిగిన అవమానాన్ని వీఙూ తరపున తీవ్రంగా ఖండిస్తునాం. నీచమైన చెర్యగా భావిస్తున్నాము .దళితుల జీవితాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని మర్కుక్ మండల ఇంచార్జి మొండి రమేష్ మాదిగ అన్నారు. అధికారం కోసం రాజకీయ పార్టీల మధ్య ఏమైన గొడవలు ఉంటె మీరు మీరు మాత్రమే చూసుకోండి కానీ మీ స్వార్థం కోసం మీ అధికారం కోసం దళితులను వాడుకొని రాజకీయాలు చేయకండి. మరోసారి దళితుల ఆత్మ గౌరవం కానీ దళితులను తక్కువ చేసే కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిస్తున్నాము. మీజ తాత మధు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్టున్నాము లేకుంటే రాజకీయంగా బొంద పెడుతామణి కూడ తెలియజేస్తున్నాము.

## అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం డివిజన్ బృందం.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 10):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట డివిజన్ సబ్ కలెక్టర్ ని గురువారం సిపిఎం డివిజన్ బృందం పూల బొకేతో మర్యాదపూర్వకంగా సిపిఎం పార్టీ డివిజన్ నాయకత్వం కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అచ్చంపేట మారుమూల ప్రాంతం బడుగు, బలహీన, వర్గాలు ఆదివాసి, గిరిజనులు, ఉంటారని, వారి యొక్క సమస్యలు పరిష్కారం కోసం కొంత చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు. అందుకు స్పందించిన సబ్ కలెక్టర్ అట్లాంటి ఏ సమస్య ఏది ఉన్న నా దృష్టికి తీసుకురండి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యులు దేశా నాయక్, జిల్లా నాయకులు నిర్మల శంకర్ నాయక్ ,మల్లేష్ అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు నాయకులు శివ రాములు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 10:**





రాయికల్ మండలం అల్లిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వేదశ్రీ, ఆశ్రితలు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పిడి కృష్ణప్రసాద్ తెలిపారు. కరీంనగర్ ఆల్ఫోర్ జూనియర్ కళాశాలలో యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12న జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇండియా స్కిల్స్ 2026--27 సాంకేతిక నైపుణ్య పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట / హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10. మీడియా టుడే :**



కేంద్ర ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి మరియు పారిశ్రామిక శిక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇండియా స్కిల్స్ 2026--27 సాంకేతిక నైపుణ్య పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ ఏటీసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు 63 రకాల నైపుణ్య విభాగాల్లో జిల్లా, రీజినల్, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 16--25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈనెల 15 లోగా ఆన్లైన్లో (www.skillindiadigital.gov.in) వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ నైపుణ్య పోటీల్లో పాల్గొనేందుకు ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు అర్హత కలిగిన యువ వృత్తి నిపుణులు కూడా అర్హులని తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. తమలో దాగి ఉన్న నైపుణ్య ప్రతిభను ప్రదర్శించేందుకు లభిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాలకు 8247506920 9160284139 8499084414 మొబైల్ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా చిలుకూరు మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల ప్రారంభం

**చిలుకూరు, సెప్టెంబర్ 10: (మీడియా టుడే-:)** చిలుకూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివకుమారి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా మైదానంలో విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు, పోటీతత్వం, క్రీడాస్ఫూర్తి ఆకట్టుకున్నాయి. విజయం కంటే క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, పరస్పర గౌరవం ముఖ్యమని నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు, చిత్తలూరి రాజారావు, కోదాడ నియోజకవర్గ ఎస్జీఎఫ్ కార్యదర్శి సునీల్, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. సీతారాంరెడ్డి, పి. ప్రకాష్, శోభన్, నరసింహారావు, ఏ.



లెనిన్, పాఠశాల క్రీడా నిర్వహణ కమిటీ కార్యదర్శి కదిరి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు టివైఎల్ఎన్ స్వామి, ఐ. రామాంజలీదేవి, ఎస్. అరుంధతి, డి. వెంకట్ రెడ్డి, కె. వెంకన్న, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల రామ్మూర్తితో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. పోటీల సందర్భంగా రామాపురం పాఠశాల ప్రాంగణం క్రీడాకారుల సందడితో ఉత్సాహభరితంగా మారింది.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్



**నడిగూడెం, సెప్టెంబర్ 10(మీడియా టుడే)-:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి అండర్ 14 అండర్ ,17 క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అధికంగా నిధులను కేటాయిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికై మన మండలానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని క్రీడాకారులను కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మొదటగా క్రీడా ప్రముఖుడు హాకి క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి,పాఠశాల దాత: శ్రీ కొల్లు పాపయ్య చౌదరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ తేజస్విని,సర్పంచ్ దున్నా శ్రీనివాసులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు శ్రీదేవి,క్రీడా పోటీల నిర్వాహక కన్వీనర్ పిడి నవీన్,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యూచర్ సిటీ 300 ఫీట్ల రోడ్డు పనులు శరవేగంగా

## డిసెంబర్‌లోపు పనులు పూర్తి చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 10 న్యూస్**

కలెక్టర్ కార్యాలయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు చేపడుతున్న 300 ఫీట్ల రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు పనులను డిసెంబర్ లోపు పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. 66వ డివిజన్ తుక్కుగూడ ప్రెసిడెంట్ బోద పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కె. యాదయ్య, గోనెమోని బాలరాజ్, డైరెక్టర్లు నారాయణరెడ్డి, పొట్టోళ్ల అర్జున్, బాలరాజు, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ తదితరులు పనులను పరిశీలించారు. రోడ్డు పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తయితే ఫ్యూచర్ సిటీ ప్రాంత అభివృద్ధికి, రవాణా సౌకర్యాల మెరుగు దలకు మరింత దోహదపడు తుందని తెలిపారు. ఇట్లు: మహేశ్వరం మండల్ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ బుసన్న గారి





## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పోరెడ్డి రాజేందర్

### విద్యార్థుల అభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి విశేష కృషి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 10**

కల్వకుర్తి మండలంసంజపూర్ పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోరెడ్డి రాజేందర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఏఎంఓ కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్‌ను కలవగా ఆయన అభినందించారు. 16 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న రాజేందర్ తొలి నియామకం ఉప్పలపాడు పాఠశాలలో చేపట్టి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారు. ఆంగ్ల మాధ్యమం, యోగా, పోటీ పరీక్షలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ విద్యార్థుల సంఖ్యను 14 నుంచి 62కు పెంచారు. దాతలు, గ్రామపంచాయతీ సహకారంతో తాగునీరు, మరుగుదొడ్లు, గేటు, స్మార్ట్ టీవీ వంటి సదుపాయాలను కల్పించారు. క్లాస్‌మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడిగా వివిధ మండలాల్లో చిత్రలేఖనం, ఆంగ్ల పదజాలం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దాతల సహకారంతో పలు పాఠశాలలకు టైలు, బెల్టులు, గుర్తింపు కార్డులు, ధ్వని వ్యవస్థలు అందించారు. మండల, జిల్లా వనరుల వ్యక్తిగా సేవలందించిన రాజేందర్ ప్రస్తుతం జిల్లా అకాడమిక్ ప్యానెల్ తనిఖీ సభ్యుడిగా ఉపాధ్యాయులకు సూచనలు అందిస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

# సెమినార్ ను జయప్రదం చేయండి

## ములకలపల్లి రాములు



**చిలుకూరు సెప్టెంబర్ 10 (మీడియా టుడే-:)**
చిలుకూరు( కొండాపురం) సిపిఎం అఖిలభారత పూర్వపు కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 13వ తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఎస్సీ డిగ్రీ కళాశాల ఆడిటోరియం సూర్యాపేట నందు సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ కు ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు తెలిపారు ఆయన గురువారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో సెమినార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీతారామ్ ఏచూరి అన్నారు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యం కోసం లౌకిక విలువల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు ఏచూరి అని అన్నారు అలాంటి మాహ బావుని ఆశయ సాధన కోసం పునరంగితం కావాలని పిలుపునిచ్చారు వారి వర్ధంతి సందర్భంగా సెమినార్ కు ముఖ్య అతిథులుగా న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీర్ పుస్కాయస్థ న్యూఢిల్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి హాజరవుతున్నారని ఆయన తెలిపారు ఈ సెమినార్లో జిల్లాలో ఉన్నటువంటి మేధావులు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లేపల్లి నరసింహారావు సిపిఎం మండల కార్యదర్శి నాగాటి రాములు సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచి కత్తి బాబు లింగ మల్లయ్య మాదాస్ కోటయ్య రామారావు బాబు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉత్తమ హెచ్ఎం సలీం షరీఫ్‌కు ఘన సన్మానం

**పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సత్కారం**

**విద్యార్థులకు విద్యాబోధనతో పాటు విలువలు నేర్పించాలి: రావెళ్ళ సీతారామయ్య.**

**కోదాడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)-:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కార గ్రహీత, కోదాడ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంఈఓ ఎండీ. సలీం షరీఫ్‌ను గురువారం స్థానిక పెన్షనర్స్ భవనంలో ఘనంగా సన్మానించారు.కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ళ సీతారామయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ?సలీం షరీఫ్ ఉపాధ్యాయుడిగా, హెచ్ఎంగా, ఎంఈవోగా ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఉపాధ్యా యులకు పూర్వ వైభవం రావాలంటే ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అలవర్చుకొని విద్యాబోధన చేయాలని సూచించారు. అనంతరం మైనార్టీ వర్గానికి చెందిన పెన్షనర్లు సలీం షరీఫ్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ పొట్ట జగన్మోహన్ రావు,కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్దాని,గౌరవ సలహాదారు పొనగండ్ల చిన వీరారెడ్డి, ఒరుగంటి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు షేక్ బాలేమియా, విద్యాసాగర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మది చెరగని ముద్ర

**వెట్టి చాకిరి, విముక్తి కోసం పోరాడిన యోధురాలు -రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి.**

**ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్.**



**తొర్రూర్, సెప్టెంబర్10(మీడియా టుడే)**

వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆర్‌డబి గెస్ట్ హౌస్ లో రజక వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం సారయ్యఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర వేసిన గొప్ప మహిళా యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, జమీందారీ వ్యవస్థ, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యమ నాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ మన పాలకుర్తి గడ్డ పై జన్మించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ రజక సంఘం మండలాధ్యక్షు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్ ,పట్టణ అధ్యక్షుడు చింతల రాజు, కార్యదర్శి చింతల మధు, నాయకురాలు ఓరుగంటి చైతన్య,నాయకులు ఓరుగంటి ప్రవీణ్, మడిపెద్ది కార్తిక్,కొండ్రతి రామక్రిష్ణ,సైదులు, చంటి , శ్రీకాంత్, శ్రీనివాస్,బిక్షం , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి . సిపిఎం

**సాగర్ జలాలను విడుదల చేయాలి**

**కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేసిన సిపిఎం పార్టీ బృందం**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
హద్దు అదుపు లేకుండా విచ్చలవిడిగా మట్టి మాఫి ఆగడాలు కొనసాగుతున్న విషయం ఎర్రుపాలెం మండలం పర్యటనకు విచ్చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ టివిస్ దివాకర్ కు సిపిఎం పార్టీ బృందం ఆయన దృష్టికి తెచ్చారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని తాటిగూడెం రెవిన్యూ పరిధిలో జరుగుతున్న రీ సర్వే పరిశీలించడానికి విచ్చేసిన కలెక్టర్ను సిపిఎం పార్టీ నాయకులు గురువారం కలిసి అనేక విషయాలు వివరించారు. మండలంలో గల రైతుల వ్యవసాయ భూములు వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని దాని దృష్టిలో పెట్టుకొని సాగర్ జలాలను విడుదల చేయాలని వినతిపత్రం అందించారు. అక్రమ మైనింగ్ మట్టి మాఫీ విచ్చలవిడిగా రవాణా చేస్తున్నారని అట్టి మట్టి మాఫీ ఆగడాలను అరికట్టాలని కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ సాగర్ జలాలను రెండో జోన్ కి నీటిని విడుదల చేశామని మండలం మూడో జోన్ లో ఉందని నీటిని విడుదల చేస్తామని చెప్పారు. అదేవిధంగామట్టి మాఫియా ఆగడాలను సహించబోమని అట్టివారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ సునీత ఎలిజిబెత్ ను ఆదేశించినట్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కూడెల్లి నాగేశ్వరరావు, గొర్రాజు రాములు, తాళ్లూరు వెంకటనారాయణ, వేముల వెంకటేశ్వరరావు, వీరంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా సుదర్శన నరసింహ సహిత శ్రీ మహాలక్ష్మి యాగం



**కోదాడ, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)-:**
స్వస్థ శ్రీ పరాభనామ సంవత్సర శ్రావణమాస అమావాస్య గురువారం పట్టణములోని స్థానిక శ్రీనివాసనం వెంచర్ నందు శ్రీ శక్తి జ్యోతిష్య నిలయం చఆధ్వర్యంలో సుదర్శన లక్ష్మీ నృసింహ మహాయాగం భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రాలతో కన్నుల పండుగగా వైభవోపేతంగా నిర్వహించారు వేద పండితులు గోపూజ ఆరాధన పుణ్య హవాచనం దీక్ష ధారణ అగ్ని ప్రతిష్టాపన లక్ష్మీ గణపతి లక్ష్మీ కుబేర సుదర్శన నరసింహ అష్టోత్తర శతపద్మాలతో శ్రీ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఈ సుదర్శన నరసింహ సాహితీ శ్రీ మహాలక్ష్మి యాగం కోదాడ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని వర్షాలు మెండుగా కురిచి పాడిపంటలతో రైతులు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని ఈ యాగం నిర్వహించినట్లు చెప్పారు ఈ యాగం లో శ్రీనివాస వెంచర్ నిర్వాహకులు మేళ్లచెరువు కోటేశ్వరరావు దంపతులు వేద పండితులు కాందూరి, వంశీకృష్ణమాచార్యులు, తిరుపతి సుబ్రహ్మణ్య శర్మ, దివి సందీప్ చార్యులు,దాత కోదాడ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మేళ్లచెరువు కమల్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**శంషాబాద్ జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 10 న్యూస్**
: మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో బడంగ్‌పేట్, నాదర్గుల్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు శంషాబాద్ జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్లలోని వివిధ కాలనీల డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై చర్చించారు.కాలనీల్లో నెలకొన్న సమస్యలను నాయకులు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఎస్సీ కిష్టప్ప, ఏఈ హరీష్‌లతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కొన్ని కాలనీలకు సంబంధించిన రోడ్ల పనులు ఇప్పటికే మంజూరై, కాంట్రాక్టర్ టెండర్ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు.మిగతా కాలనీల్లోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు కూడా వీలైనంత త్వరగా టెండర్లు మంజూరు చేయించి పనులు చేపట్టి సమస్యలకు పరిష్కారం చూపుతామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్, నాదర్గుల్ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, యాతం కుమార్ యాదవ్, శివ కుమార్, మణికంఠ, జంపయ్య పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేశ ఉత్సవాలు నిర్వహించాలి

**ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలి రూరల్ సీఐ రాజశేఖర్.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (మీడియా టుడే)**
గణేశ్ నవరాత్రి ఉత్సవాలను మండల పరిధిలో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ సూచించారు.గణేశ్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు సంబంధించి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, మతపెద్దలు, ధ్వనివర్ధక పరికరాల నిర్వాహకులు, గ్రామాల ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు.గణేశ్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయవద్దని, విద్యుత్ తీగలు, విద్యుత్ ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా ధ్వనివర్ధక పరికరాలు, మైకుల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. రాత్రి వేళల్లో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్దేశిత సమయాలను పాటించాలని సూచించారు.విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, పోలీసు అధికారులు సూచించే మార్గాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ కోరారు.ఎలాంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు, మతపెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ ఇతర మతాల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగట్టి సుభాష్ మాతృమూర్తి కమలమ్మ మృతి బాధాకరం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , సెప్టెంబర్ 10:**
స్వర్ణగట్టి సుభాష్ మాతృమూర్తి కమలమ్మ మృతి పట్ల మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.కమలమ్మ మృతి విషయం తెలుసుకున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గురువారం మహేశ్వరం లోని వారి నివాసానికి చేరుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వర్ణగట్టి సుభాష్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబంలో పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని, తల్లి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కమలమ్మ కుటుంబానికి అందించిన ప్రేమ, ఆప్యాయతలు, సేవలను గుర్తుచేసుకుంటూ తన సానుభూతిని తెలిపారు.కమలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పరామర్శకు వచ్చిన సందర్భంగా మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కమలమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "కమలమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శుక్రవారం, సెప్టెంబర్11, 2026

# జీతాల కోసం ఎదురుచూపులు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 10:**
రాయికల్ మండల పంచాయతీ రాజ్ శాఖ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఐదు నెలలుగా జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందుకు నిరసనగా వారు గురువారం ఎంపీడీఓకు సామూహిక సెలవు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు లేక కుటుంబాలను పోషించడం, రోజువారీ ఖర్చులు, విధులకు రాకపోకలు సాగించడం కూడా కష్టంగా మారిందని...ప్రభుత్వ పథకాలు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అనేక కీలకమైన ఆన్‌లైన్ పనులు, ప్రజలకు అందించే సేవల్లో మేము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జీతాల విషయంలో మాత్రం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో కంప్యూటర్ ఆపరేటర్లు దిండిగల రమేష్, చిలువేరి ప్రశాంత్ కుమార్, గోనె కృష్ణహరి, దాసరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై కాలిన మోటార్లతో రైతుల నిరసన



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 10:**
రాయికల్ పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట జగిత్యాల రాయికల్ ప్రధాన రహదారిపై విద్యుత్ కోతలను నిరసిస్తూ పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని...కాలిన విద్యుత్ మోటార్లను రహదారిపై ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వ్యవసాయానికి కనీసం 12గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని...విద్యుత్ ఎప్పుడు నిలిచిపోతుందో, ఎప్పుడు పునరుద్ధరిస్తారో రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సుధీర్‌రావు, విద్యుత్ శాఖ జగిత్యాల రూరల్ ఏడీఈ సింధూర శర్మ రైతులతో మాట్లాడి...సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ నెల 20లోగా సమస్యలు పరిష్కరించకుంటే రహదారిపై వంటావార్పు తదితర కార్యక్రమాలు చేపట్టి ఆందోళనను ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తురగ శ్రీధర్ రెడ్డి, కొయ్యాడి మహిపాల్, గోపి రాజారెడ్డి, పటేల్ గంగారెడ్డి, జిల్లాల రాజిరెడ్డి, బేతి సత్యనారాయణ, నీలి గంగారాం, జిల్లాల మల్లారెడ్డి, పాతూరి జలపతి, బొడ్డం నరేందర్, జిల్లాల సుధాకర్, సుతారి తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్**
రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సాంబారు మణికంఠ ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మణికంఠతో పాటు ఆయన తల్లిదండ్రులు శ్రీనివాస్ పద్మలను గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని మణికంఠ నిరూపించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 10:**
పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి రాఘవులు అన్నారు. రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ విధానంలో నిర్వహిస్తున్న బోధనాభ్యసన ప్రక్రియల తీరుతెన్నులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామానికి చెందిన సుందరగిరి గంగాధర్, నీలి మహేందర్ లు పాఠశాలకు పది వేల విలువగల రెండు పెద్ద సైజు బ్లాక్ బోర్డులను బహూకరించారు. గ్రామస్తుల సహకారం, దాతల ప్రోత్సాహం ఇలాగే కొనసాగితే వీరాపూర్ పాఠశాల మోడల్ పాఠశాలగా రూపుదిద్దుకుంటుందని ఏంఈఓ ఆకాంక్షించారు. ఈ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు హరికృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తవ్వకాల్లో పది మంది.. అదుపులో ఎనిమిది మందే

**మిగతా ఇద్దరి ఆచూకీపై పలు అనుమానాలు.- ఐదు రోజుల తర్వాత పోలీసుల అరెస్టుల ప్రకటన.**

**నిందితుల నుండి మెటల్ డిటెక్టర్, స్కానర్, లొకేటర్ స్వాధీనం.- ఆరు సెల్‌ఫోన్లు.. ట్యాబ్.. స్కూటీ సీజ్.**

**ఎనిమిది అరెస్టులతో కేసు ముగిసినట్టేనా.?**




**సూర్యాపేట బ్యూరో, మీడియా టుడే: సెప్టెంబర్ 10:**
చివ్వెంల మండల పరిధిలోని ఉండ్రుగొండ పురాతన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల పరిసరాల్లో గుప్త నిధుల కోసం అక్రమంగా తవ్వకాలు చేపట్టిన 10 మందిలో ఎనిమిది మందిని చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేసినట్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6న తెల్లవారుజామున సుమారు 4 గంటలకు కేషరాజు కుంట కట్ట వద్ద అనుమానాస్పదంగా తవ్వకాలు చేస్తున్న వారిని పట్టుకొని, వారి వద్ద నుంచి గుప్త నిధుల అన్వేషణకు ఉపయోగిస్తున్న మెటల్ డిటెక్టర్, స్కానర్, లొకేటర్, ఆరు సెల్‌ఫోన్లు, ఒక ట్యాబ్, డ్యూయట్ స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ చైర్మన్ చకిలం కృష్ణ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగిస్తూ ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పచ్చిపాల మధు, యల్లాల శ్రీకాంత్, భూతరాజు శివ, నకిరేకంటి గోపి, చర్లపల్లి ప్రణయ్ కుమార్, రాపాని తిరుపయ్య, కడారి సైదులు, భూక్యా తులశ్య ఉన్నారు. గుప్త నిధుల పేరుతో జరిగే మోసాలను ప్రజలు నమ్మవద్దని, ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

**పట్టుబడలేదా ! పట్టించుకోలేదా ?**

స్థానికంగా పది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెబుతున్నా పోలీసులు. అధికారిక ప్రకటనలో మాత్రం ఎనిమిది మంది పేర్లే ఉండటం చర్చనీయాంశంగా మారింది. మరి ఆ మిగతా ఇద్దరు ఎవరు? పోలీసులకు వారి ఆచూకీ తెలియదా? మిగతా ఇద్దరినీ పట్టుకోకపోవడంపై పోలీసులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఘటన సెప్టెంబర్ 6న తెల్లవారుజామున జరిగిందని పోలీసులే చెబుతున్నారు. గురువారం ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అంటే ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత దాదాపు ఐదు రోజుల వ్యవధి గడిచింది.

**ప్రెస్‌మీట్ లేకుండా ప్రెస్‌నోట్‌తో సరి !**

పురాతన ఆలయాల పరిసరాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు ప్రత్యేక పరికరాల స్వాధీనం.. ఎనిమిది మంది అరెస్ట్.. ఇన్ని అంశాలు ఉన్నప్పటికీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించకుండా కేవలం ఫొటోలు, ప్రెస్‌నోట్‌తోనే సరిపెట్టడంపై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పది మంది వ్యవహారంలో ఎనిమిది మందిని మాత్రమే అరెస్ట్ చేసినట్లు అధికారికంగా ప్రకటించడం. మిగిలిన ఇద్దరి వివరాలు వెల్లడించక పోవడం. ఘటన జరిగిన ఐదు రోజుల తర్వాత అరెస్టుల ప్రకటన రావడం. అంతేకాకుండా మీడియా సమావేశం లేకుండా ప్రెస్‌నోట్ విడుదల చేయడం వంటి అంశాలపై పోలీసుల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొత్తానికి గుప్త నిధుల తవ్వకాల ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు పూర్తిగా వెల్లడించకపోవడం, చివరకు ఎనిమిది మందిని మాత్రమే అరెస్ట్ చేసినట్లు ప్రెస్‌నోట్ విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మిగతా ఇద్దరి కావాలని తప్పించాలని ప్రెస్ నోట్లో కూడా వారి పేర్లు వెల్లడించలేదని, సంఘటన జరిగిన రోజు కూడా విలేకరులకు ఆ ఇద్దరు పేర్లు చెప్పకుండా మిగతా వారి పేర్లు వెల్లడించలేదని పలువురు పేర్కొంటున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు కేసీఆర్

**మాజీ ఎంపీ నామ -ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ సరికాదు**

**వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**
ఖమ్మం ; తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను, బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఒక ప్రజాప్రతినిధి బహిరంగంగా ఒక రాజకీయ నాయకుడి మరణాన్ని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. కేసీఆర్‌పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇదే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలకు, హింసను ప్రేరేపించే విధమైన వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు తమ మాటల ద్వారా సమాజానికి బాధ్యతాయుతమైన సందేశాన్ని ఇవ్వాల్సి ఉంటుందని నామ పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక ప్రతిపక్ష నేతపై బహిరంగంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల్లో ఆందోళన కలిగించడంతో పాటు శాంతిభద్రతలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను పోలీసులు తీవ్రంగా పరిగణించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. ఆ ప్రజా ప్రతినిధి చేసిన వ్యాఖ్యల వెనుక ఎవరైనా ప్రేరేపించారా, సహకరించారా లేదా ఇతరుల ప్రమేయం ఉందా అనే అంశాలను కూడా విచారించాలన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో భాగమేనని, అయితే వ్యక్తిగతంగా దూషించడం, మరణాన్ని కోరుకోవడం వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని నామ స్పష్టం చేశారు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి హాని కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ సరికాదు : ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం లేకుండా బీఆర్ఎస్ శాసనసభ్యులను ఈ సెషన్ ముగిసే వరకు శాసనసభ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని నామ తెలియజేశారు. ప్రజలు ఎన్నుకుని శాసనసభకు పంపిన సభ్యులకు తమ నియోజకవర్గాల సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాలను, ప్రజల ఇబ్బందులను ప్రస్తావించే విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో శాసనసభను నిర్వహించాలని కాని ముఖ్యమైన అంశాలపై మాట్లాడే అవకాశం లేకుండా సభ్యులను సస్పెండ్ చేయడం వల్ల ప్రజలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగకుండా పోతుందని తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలం: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నామ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైఫల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రతిపక్షంపై విమర్శలు చేయడం, బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేయడం కాకుండా ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని నామ డిమాండ్ చేశారు.



# చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**హుస్నాబాద్‌లో విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్**

**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో ఎ హుస్నాబాద్ సెప్టెంబర్ 10 :**
తెలంగాణ ప్రజల తెగువ, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ మడలేశ్వర రజక యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హుస్నాబాద్‌లో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం నాయకులు కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. భూమి, భుక్తి కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. హుస్నాబాద్‌లో విగ్రహం ఏర్పాటు అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. వెంకటరమణ మాట్లాడుతూ.. అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆమెకు గుర్తింపుగా హైదరాబాద్ కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం కూడా ఆమె కుటుంబానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు.



మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ.. మహిళల ఆత్మగౌరవానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేసేలా హుస్నాబాద్‌లో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**ఐడీఎల్ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన**

**సైబరాబాద్ జోనల్ కమిషనర్ సృజన**

**సెప్టెంబర్ 10 (మీడియా టుడే ప్రతినిధి):**
గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఐడీఎల్ చెరువు వద్ద చేపడుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ జోనల్ కమిషనర్ సృజన గురువారం పరిశీలించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఐడీఎల్ చెరువు వద్ద వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న



ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్.. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య ఆరోగ్య సేవలు, ప్రజా భద్రత, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిమజ్జనానికి ముందే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జన సమయంలో భారీగా భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య సేవలు, అత్యవసర సదుపాయాలు, భద్రతా చర్యలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్, అదనపు కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్) వేణుగోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్‌సింగ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏడీసీపీ (అడ్మిన్) నరేందర్‌తో పాటు పోలీసు, సీఎంసీ, హైడ్రా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సృజన ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103